హత్యాయత్నం కేసులో ఐదుగురి అరెస్టు

- విలేకరిని హతమార్చేందుకు ముగ్గురికి సుపారీ ఇచ్చిన మహిళ
- అతడనుకుని వేరొకరిపై రాడ్‌తో దాడి
- నిందితుల అరెస్టుతో అసలు విషయం బట్టబయలు

- వార్త మెయిన్‌లో..

సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి

చంద్రబాబు ప్రభుత్వాన్ని మరో పదేళ్లు ప్రోత్సహించండి



శివాలయం వీధిలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల. చిత్రంలో ఎమ్మెల్యే రాజు, హౌసింగ్ చైర్మన్ తాతయ్యబాబు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, తదితరులు

- జగన్ పాలనలో అంతా మోసం, వంచన
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల

చోడవరం, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి మరో పదేళ్లపాటు ప్రోత్స హించాలని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. పట్టణంలోని శివాలయం వీధిలో శనివారం ఉదయం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రతి ఇంటిని సందర్శించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా శివాలయం వీధిలో మహిళలతో మాట్లాడి రూ.4 వేల పింఛను అందుతున్నదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. జగన్ పాలనలో వెయ్యి పింఛను పెంచడానికి ఐదేళ్ల సమయం పట్టిందని, అదే చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే వెయ్యి పెంచి రూ.4 వేలు ఇవ్వడంతో పాటు మూడు నెలల బకాయిలు కూడా కలిపి ఇచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కాపుశెట్టి ధనలక్ష్మి, దాడి కోటమ్మ అనే మహిళలు తమకు జగన్ పాలనలో ఇంటి స్థలం మంజూరు చేసినట్టు, ఇల్లు కూడా ఇచ్చినట్టు రికార్డులలో చూపించినా ఇల్లు ఇవ్వలేదని మంత్రికి ఫిర్యాదు చేశారు. తమకు సొంత ఇల్లు లేదని, ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ జగన్ పాలనలో లబ్ధిదారులకు పథకాలు ఇవ్వకున్నా, ఇచ్చినట్టు చూపించి అందరినీ వంచించారని, తమ ప్రభుత్వం వచ్చాక లబ్ధిదారులకు పథకాలు ఇవ్వాలంటే అందరికీ పథకాలు ఇచ్చేసినట్టు చూపిస్తుండడంతో మంజూరుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. అయినప్పటికీ ఇళ్లు లేని వారందరికీ తప్పకుండా ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. చుక్కా సుజాత అనే యువతి తన తండ్రికి పింఛను మంజూరు కాలేదని, తనకు ఉద్యోగం లేదని మంత్రికి చెప్పారు. దీనిపై మంత్రి స్పందించి సుజాత తండ్రి దరఖాస్తు చేస్తే పింఛను మంజూరు చేస్తామని, అలాగే యువతకు ఉపాధి అవకాశాల కోసం జాబ్‌మేళా ఏర్పాటు చేశామని తెలిపారు. అంతకు ముందు మంత్రి స్వయంభూ గౌరీశ్వరాలయంలో పూజలు నిర్వహించారు. మంత్రికి స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, పార్టీ సీనియర్ నాయకులు గూనూరు మల్లునాయుడు, డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, కనిశెట్టి మత్స్యరాజు, మజ్జి గౌరీశంకర్, పూతి కోటేశ్వరరావు, దేవరపల్లి వెంకట అప్పారావు, పప్పు శ్రీనివాసరావు, కొట్నాపు చిన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారులపై తప్పుడు ఆరోపణలు తగదు

- మాజీ ఎమ్మెల్యే తీరు అభ్యంతరకరం
- తహశీల్దార్ వెంకటరమణ



మాట్లాడుతున్న తహశీల్దార్ వెంకటరమణ

మాకవరపాలెం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అధికారులపై తప్పుడు ఫిర్యాదులు చేయడం మాజీ ఎమ్మెల్యే గణేశ్‌కు తగదని తహశీల్దార్ వెంకటరమణ అన్నారు. శనివారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ డివిజన్ సంఘం అధ్యక్షుడు రామారావు ఆదేశాల మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 737 సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ భూమిలో వాక రోడ్డు నిర్మాణం చేపడుతుంటే అటవీ భూమిలో అనుమతులు లేకుండా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారంటూ కలెక్టర్, ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అక్కడ ఏమైనా తప్పు జరుగుతుంటే ముందుగా తహశీల్దార్‌కు గాని, ఆర్డీవోకు గాని, ఉన్నతాధికారులకు గాని ఫిర్యాదు చేయాలని మాజీ ఎమ్మెల్యేకి తెలియకపోవడం శోచనీయమన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ఆయన సూచించారు. రెవెన్యూ భూమిలో ప్రజల కోరిక మేరకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఏ శాఖ అయినా రెవెన్యూశాఖ నుంచే భూమి తీసుకుంటుందన్న విషయం మాజీ ఎమ్మెల్యే తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. 1956లో ఎరకన్నపాలెం నుంచి ఎలమంచిలి మండలం పెదపల్లికి కాలిబాట వాక రోడ్డు ఉండేదని మరోసారి గుర్తు చేశారు. ఈ రోడ్డు మార్గాన ఈ ప్రాంత ప్రజలు వాణిజ్య పంటలతో పాటు పశువుల సంతలకు, ఎలమంచిలి కోర్టుకు వెళ్లేవారని అక్కడి పూర్వీకులు చెబుతున్నారని ... మిగతా 6వ పేజీలో

పరాయి పంచన ఎక్సైజ్ స్టేషన్లు

జిల్లాలోని ఎనిమిది స్టేషన్లకు గాను ఏడు అద్దె భవనాల్లో నిర్వహణ

- శిథిలావస్థలో నర్సీపట్నం స్టేషన్ భవనం
- సీజ్ చేసిన వాహనాలకు భద్రత కరువు
- సొంత భవనాలు లేక ఇబ్బందులు



అద్దె భవనంలో నిర్వహిస్తున్న నర్సీపట్నం ఎక్సైజ్ స్టేషన్

నర్సీపట్నం, జూలై 19 (ఆంధ్రజ్యోతి):

జిల్లాలో అబ్కారీ శాఖ కార్యాలయాలు పరాయి పంచన కొనసాగుతున్నాయి. నర్సీపట్నంలో 37 ఏళ్ల నుంచి అదే భవనంలో నిర్వహిస్తుండగా, ప్రస్తుతం ఆ భవనం శిథిలావస్థకు చేరడంతో అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లాలో ప్రొహిషన్, ఎక్సైజ్ స్టేషన్లు ఎనిమిది ఉన్నాయి. అనకాపల్లి, సబ్బవరం, నర్సీపట్నం, గొలుగొండ, ఎలమంచిలి, చోడవరం, పాయకరావుపేట, వి.మాడుగుల ఎక్సైజ్ స్టేషన్లలో చోడవరం స్టేషన్ తప్పితే మిగిలిన ఏడు కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. చోడవరం ఎక్సైజ్ స్టేషన్ శిథిలావస్థలో ఉన్న ఆర్అండ్‌బీ భవనంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. సరైన సౌకర్యాలు లేక సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. మూడు, నాలుగు దశాబ్దాల నుంచి ఎక్సైజ్ స్టేషన్లు సొంత భవనాలకు నోచుకోలేదు. నర్సీపట్నం ఎక్సైజ్ స్టేషన్ మంజూరు అయిన దగ్గర నుంచి అద్దె భవనంలోనే నడుపుతున్నారు. ఇప్పుడున్న అద్దె భవనంలో 1988 నుంచి స్టేషన్ నడుపుతున్నారు. ప్రస్తుతం ఉన్న భవనంలో సీఐ గదితో పాటు వరండాలో శ్లాబ్ పెచ్చులు సిబ్బందిపై పడుతున్నాయి. వర్షం పడితే శ్లాబ్ నుంచి నీరు కారుతోంది. ఎక్సైజ్ ఎస్ఐ గది గుమ్మం, తలుపు పాడై ఊడిపోయాయి. డేటా ఎంట్రీ ఆపరేటర్‌కి గది లేక వరండాలో పని చేస్తున్నారు. ముఖ్యమైన ఫైళ్లను ఆరుబయట ఉంచాల్సి వస్తోంది. గంజాయి, మద్యం, నాటు సారా కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలు ఆరుబయట ఉంచడం వలన వాటికి భద్రత కరువైంది. వాహనాల విడి భాగాలు, టైర్లు చోరీకి గురయ్యాయి. 99 కేసుల్లో సీజ్ చేసిన 134 వాహనాలు ఆరుబయట వదిలేశారు. కొన్ని వాహనాలు స్టేషన్‌ను ... మిగతా 6వ పేజీలో



శ్లాబ్ పెచ్చులు ఊడిపడుతున్న వరండాలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది



స్టేషన్ ఆవరణలో జాగా లేక ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా నిలిపి ఉన్న సీజ్ చేసిన వాహనాలు



తలసేమియా రన్‌లో పాల్గొన్న విశాఖ వాసులు, క్రీడాకారులు

ఉత్సాహంగా తలసేమియా రన్

- విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహణ

ఎన్‌టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విశాఖ ఆర్కే బీచ్‌రోడ్డులో తలసేమియా రన్ నిర్వహించారు. 10 కె, 5 కె, 3 కె రన్ నిర్వహించగా భారీ సంఖ్యలో విశాఖ వాసులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్‌టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి, వెటరన్ వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరి, ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ప్రారంభించారు.

- వివరాలు మెయిన్‌లో..

పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ తోడ్పాటు

ఎల్లప్పుడూ అండగా ఉంటాం

- సీఎం చంద్రబాబు బ్రాండ్‌తో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- మంత్రి టీజీ భరత్



పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి భరత్

అచ్యుతాపురం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం ఆయన ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లో పర్యటించారు. ముందుగా సెజ్‌లో గల ఏపీఐఐసీ జోనల్ కార్యాలయాన్ని సందర్శించి సెజ్‌లో గల పారిశ్రామిక వేత్తలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఇక్కడి పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వం నుంచి కోరుతున్న ఉపశమనాలు, స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ వర్క్స్ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్‌తో ఏడాదిలోనే రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనే ... మిగతా 6వ పేజీలో

చీటీల నిర్వాహకుడి అరెస్టు

రూ.67 లక్షల వరకు టోకరా

- పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల బైఠాయింపు
- నిందితుడిని చూపించాలని డిమాండ్



ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద చీటీల బాధితులు

ఎలమంచిలి, జూలై 19 (ఆంధ్రజ్యోతి):

చీటీల పేరిట మోసం చేసిన నిర్వాహకుడిని ఎలమంచిలి రూరల్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఈ విషయం తెలిసి ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ వద్దకు రాత్రి మునిసిపాలిటీలోని తెరువుపల్లి వార్డుకు చెందిన చీటీల బాధితులు చేరుకున్నారు. తమను మోసం చేసిన చీటీల నిర్వాహకుడిని చూపించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ ఎదుట బైఠాయించారు. పోలీసులు సర్దిచెప్పడంతో బాధితులు శాంతించారు. దీనికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

మునిసిపాలిటీలోని తెరువుపల్లి వార్డుకు చెందిన దాడిశెట్టి పైడియ్య ఎంతో కాలంగా చీటీలు నిర్వహిస్తున్నాడు. ఎంతో నమ్మకంగా ఉండడంతో చాలా మంది అతని వద్ద చీటీలు వేశారు. అలాగే కొందరు వడ్డీకి డబ్బులు కూడా ఇచ్చారు. అయితే గత నెల 23వ తేదీ నుంచి అతను కనిపించకపోవడంతో తాము మోసపోయామని గుర్తించి బాధితులు గత నెల 27న రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేసి శనివారం కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద అతనిని అరెస్టు చేశారు ఈ విషయం తెలిసి బాధితులంతా రూరల్ పోలీస్ స్టేషన్‌కు ... మిగతా 6వ పేజీలో

వర్షంతో ఉపశమనం

ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ

- ఆ తరువాత భారీ వర్షం
- ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఊరట



అనకాపల్లిలో వర్షం

అనకాపల్లి టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి):

పట్టణంలో శనివారం మధ్యాహ్నం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ కాయగా, మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై వర్షం కురిసింది. దీంతో రహదారులు తడిసి ముద్దయ్యాయి. పలు పల్లపు ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచి పోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే వర్షానికి వాతావరణం చల్లబడడంతో జనం ఉపశమనం పొందారు.



ఎలమంచిలి మండలంలోని లైను కొత్తూరులో వర్షం

ఎలమంచిలిలో...

ఎలమంచిలి: మండలంలో శనివారం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోతతో జనం అల్లాడిపోగా, మధ్యాహ్నం కురిసిన వర్షానికి ఊరట చెందారు. ఈ వర్షం వ్యవసాయ పనులకు కొంత ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

పాయకరావుపేటలో..

పాయకరావుపేట: గత కొద్ది రోజులుగా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలాన్ని తలపించిన పాయకరావుపేటలో శనివారం సాయంత్రం భారీ వర్షం పడింది. ఉదయం నుంచి భానుడు ప్రతాపం చూపగా, సాయంత్రం 4 గంటలకు ఒక్కసారిగా వాతావరణంలో మార్పువచ్చి భారీ వర్షం పడింది. అర్ధగంటపాటు పడిన వర్షానికి పట్టణంలో లోతట్టు ప్రాంతాలు జలమయంకాగా, మెయిన్‌రోడ్డులోని పల్లపు ప్రాంతాలు చెరువులను తలపించాయి. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. కాగా ఉదయం నుంచి అధిక ఉష్ణోగ్రత వలన ఉక్కపోతకు గురైన ప్రజలు సాయంత్రం పడిన వర్షానికి వాతావరణం ... మిగతా 6వ పేజీలో

వెల్‌నెస్ సెంటర్లకు మోక్షం

జిల్లాలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం

గత వైసీపీ పాలనలో బిల్లులు చెల్లించక నిలిచిపోయిన నిర్మాణాలు



రావికమతం మండలం మరుపాకలో అసంపూర్తిగా ఉన్న వెల్‌నెస్ సెంటర్ భవనం

(అనకాపల్లి- ఆంధ్రజ్యోతి)

జిల్లాలో అసంపూర్తిగా ఉన్న వెల్‌నెస్ సెంటర్ల భవన నిర్మాణాలను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వంలో బిల్లులు చెల్లించక అర్ధాంతరంగా నిలిచిపోయిన 234 భవనాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంది. ఈ మేరకు జిల్లా అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ అయ్యాయి. జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వంలో 377 వెల్‌నెస్ సెంటర్లకు భవన నిర్మాణాలు చేపట్టాలని భావించింది. అయితే 359 భవన నిర్మాణ పనులు ప్రారంభించింది. స్థలాలు లేని కారణంగా 18 భవనాలకు పనులు ప్రారంభించలేదు. కాగా ఇందులో కేవలం 125 మాత్రమే పూర్తయ్యాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో మిగతా 234 భవనాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. కాగా కూటమి ప్రభుత్వం ఈ భవనాలను పూర్తి చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు అంచనాలు రూపొందించారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లతో చర్చలు జరుపుతున్నారు. త్వరలోనే ఈ పనులను ప్రారంభించనున్నట్టు పీఆర్ ఇంజనీరింగ్ అధికారి ఒకరు తెలిపారు.

నాయనమ్మపాలెం వద్ద భారీ కంటైనర్ బోల్తా

» రోడ్డుపై గుంతే కారణం
» త్రుటిలో పశువులకు తప్పిన ప్రాణగండం


నాయనమ్మపాలెం వద్ద తిరగబడిన కంటైనర్

అచ్యుతాపురం, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దిబ్బపాలెం పంచాయతీ నాయనమ్మపాలెం వద్ద శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ భారీ కంటైనర్ తిరగబడింది. అయితే రోడ్డు పక్కనున్న మామిడి చెట్టు వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. అచ్యుతాపురం జంక్షన్‌లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతుండడంతో అచ్యుతాపురం జంక్షన్ నుంచి పూడిమడక వెళ్లే రోడ్డును మూసివేశారు. దీంతో సెజ్‌లో కర్మాగారాలకు ఉద్యోగులను తీసుకువెళ్లే బస్సులు, ఇతర వాహనాలతో పాటు యంత్రాలు, ముడిసరుకు తీసుకువెళ్లే భారీ నుంచి అతిభారీ వాహనాలను సెజ్ పునరావాస కాలనీ (దిబ్బపాలెం) మీదుగా ట్రాఫిక్‌ను మళ్లించారు. దీంతో వందలాది వాహనాలు దిబ్బపాలెం మీదుగా వెళ్తున్నాయి. దీంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. కేవలం భారీ గుంతవల్లే శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కంటైనర్ తిరగబడిపోయింది. రోడ్డు పక్కనే రెడ్డి సన్నిబాబుకు చెందిన పశువుల శాల ఉంది. దానిని ఆనుకొని మామిడి చెట్టు ఉండడంతో అది అడ్డడంతో కంటైనర్ రోడ్డు మీదే ఉండిపోయింది. లేకుంటే పశువుల శాలపై పడి ఉంటే పశువులు మృత్యువాతపడేవని అక్కడివారంతా వాపోయారు.

'అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ విమర్శలు'

రాంబిల్లి, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ నాయకులు తప్పుడు విమర్శలు చేస్తున్నారని జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పప్పల నూకన్నదొర ఆరోపించారు. శనివారం ఆయన రాంబిలిల్లో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రోడ్డయినా వేశారా అని ప్రశ్నించారు. కూటమి అధికారం చేపట్టిన నాటి నుంచి ఎలమంచిలి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు.

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ముందు ఉందన్నారు. ఎంతో ప్రజాదరణ కలిగిన తమ నాయకుడుపై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికైనా ఇటువంటి చవకబారు ఆరోపణలను వైసీపీ నాయకులు మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కారే నాని, ఎరిపల్లి నాగరాజు , పాపన్న తదితరులు పాల్గొన్నారు.

23న మునగపాక మండల సమావేశం

మునగపాక, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 23వ తేదీన జరగనుందని ఎంపీడీవో ఎం.ఉషారాణి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ అధ్యక్షతన ప్రారంభం కానున్న ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులతో పాటు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు విధిగా హాజరు కావాల్సిందిగా ఆమె కోరారు.

జనవరికి 70 వేల టిడ్కో గృహాలు అప్పగింత

» టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ వెల్లడి » ఎమ్మెల్యే తో కలిసి రామ్‌నగర్ సమీపంలో గృహ సముదాయం పరిశీలన


రామ్‌నగర్ సమీపంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్, చిత్రంలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్, ప్రగడ నాగేశ్వరరావు, పిల్లా రమాకుమారి

ఎలమంచిలి, జూలై19 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో జనవరి నాటికి 70 వేల టిడ్కో ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందించనుందని టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం పట్టణంలోని రామ్‌నగర్ సమీపంలోని టిడ్కో గృహ సముదాయాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మునిసిపల్ చైర్‌పర్సన్ రమాకుమారిలతో కలిసి ఆయన సందర్శించారు. అక్కడున్న పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గృహ సముదాయాల్లో సమస్యలను స్థానికులు పలువురు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. టిడ్కో ఇళ్లు ఇచ్చినప్పటికీ ఎటువంటి సదుపాయాలు కల్పించలేదని పలువురు వాపోయారు. ప్రధానంగా నీటిసమస్యతో పాటు, రహదారి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమ సమస్యలను టిడ్కో అధికారులు, మునిసిపల్ అధికారులకు వివరించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తరచూతాగునీటి మోటార్లు పాడవుతున్నట్టు చెప్పారు. దీనిపై చైర్మన్ మాట్లాడుతూ ఇక్కడి టిడ్కో సముదాయానికి వస్తున్న నీరు తాగేందుకు అంత అనువుగా లేదని వీరి మాటల ఆధారంగా తేలిందన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని తాగునీటికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ రహదారి సదుపాయంతో పాటు టిడ్కో గృహ సముదాయాల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మునిసిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. టిడ్కో అధికారులతో పాటు జనసేన పార్టీ ఉత్తరాంధ్ర ప్రతినిధి సుందరపు సతీష్, కూటమి నేతలు బొద్దపు శ్రీను, గొర్లె నానాజీ, కొఠారు శ్రీను, కర్రి రూసీ, ఊటకూటి రమేష్, పప్పు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

'స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర'లో ఎమ్మెల్యే విజయ్‌కుమార్


అచ్యుతాపురం పీహెచ్‌సీ వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అచ్యుతాపురం, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. శనివారం స్థానిక పీహెచ్‌సీ వద్ద నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలన్నారు. మండలంలోని మోసయ్యపేట, పూడిమడక గ్రామాలు పారిశుధ్యంలో చాలా హీనస్థితిలో ఉన్నాయన్నారు. ఈనెల 26న మోసయ్యపేటలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కాలువల్లో మురుగు తొలగింపు, గ్రామంలో చెత్త లేకుండా చేపట్టడం వంటి పనులను కర్మాగారాల సీఎస్‌ఆర్ నిధులతో చేపడతామన్నారు. గ్రామంలోకి వెళ్లి పరిశీలన జరిపి నివేదిక సమర్పించాలని ఆయన ఎంపీడీవో చిన్నారావును ఆదేశించారు. రెండు వారాల్లో పూడిమడకలో కూడా స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం జడ్పీ అతిథి గృహాన్ని సందర్శించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామంలో సూర్యఘర్ పథకం అమలయేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ ఏఈ శ్రీనివాసరావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, బైలపూడి శ్రీరామదాసు, ధర్మిరెడ్డి నాయుడుబాబు, కొరుప్రోలు చిన్నారావు, రాజాన విజయ్, కూండ్రపు రమణ, ద్వారపురెడ్డి బాపూజీ, ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన అచ్యుతాపురం, రామన్నపాలెంలలో కూడా స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటాపురం గ్రామంలో...

మునగపాక : గ్రామాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములుగా నిలవాలని సర్పంచ్ సుందరపు నీలకంఠస్వామి పిలుపునిచ్చారు. మండలంలో వెంకటాపురం గ్రామంలో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలతో పాటు వీర మహిళ సుందరపు ధనలక్ష్మి, తెలుగు మహిళలు కడియం అనూరాధ, మాలతి, పాల సొసైటీ అధ్యక్షుడు సుందరపు కాసులుబాబు తదితరులు పాల్గొన్నారు.


మునగపాక మండలం వెంకటాపురంలో అవగాహన ర్యాలీ

'టీడీపీతోనే సుపరిపాలన సాధ్యం'


నాగవరంలో సుపరిపాలన తొలి అడుగుపై ప్రచారం చేస్తున్న టీడీపీ శ్రేణులు

ఎలమంచిలి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలన ప్రజారంజకంగా సాగిందని స్థానిక 12 వ వార్డు నేతలు కరణం రవి, ఊట సతీశ్ అన్నారు. శనివారం సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా వార్డులో టీడీపీ కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఏడాది పాలనపై ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. గత పాలకులు పనితీరుతో రాష్ట్రంలో ఆర్థికంగా లోటులోకి చేరిందన్నారు. అయినా, వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారు. రానున్న 4 ఏళ్లలో మరెంతో అద్భుత పాలన సాగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి సేనాపతి రాజా మహేశ్ బూత్ ఇన్‌చార్జి మంజునాథ పాల్గొన్నారు.

మునగపాక: సుపరిపాలన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఏపీ గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం, శుక్రవారం రాత్రి మండలంలోని నాగవరం, మల్లవరం, అప్పికొండవానిపాలెం గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమాభివృద్ధిని వివరించారు. మునగపాకలో గ్రామశాఖ అధ్యక్షుడు దాడి శివ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు పాలిపిని అప్పారావు, మళ్ల శేషు, శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి సాయం

మునగపాక, జూలై 19 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి వరకు కలసి చదివిన మిత్రుడు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబాన్ని ఆదు కునేందుకు పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. స్థానిక జడ్పీ పాఠశాల 1994-95 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తిమ్మరాజుపేట వాసి ఎస్.నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ బ్యాచ్ విద్యార్థులు శనివారం అతని ఇంటికి వెళ్లి నగదుతో పాటు నిత్యావసర సరుకులనుఅందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యల్లపు సత్యనారాయణ, ఆడారి వెంకటసత్యనారాయణ, కాండ్రేగుల కృష్ణప్రసాద్, కర్రి భాస్కరరావు తదితరులున్నారు

ఉపాధ్యాయులకు శిక్షణ

నక్కపల్లి, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : ప్రతి నెలా నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకుని విద్యా బోధనలో ఆశించిన ఫలితాలు సాధించాలని ఎంఈవో కె.నరేశ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు.మండలంలోని నక్కపల్లి, చినదొడ్డిగల్లు, వేంపాడు, గొడిచెర్ల క్లస్టర్ పాఠశాలల కేంద్రంగా ఈ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల విద్యలో చేపట్టిన సంస్కరణలపై ప్రతి ఉపాధ్యాయుడు అవగాహన కల్పించుకోవాలన్నారు.అనంతరం చినదొడ్డిగల్లు హైస్కూల్ హెచ్‌ఎం బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతులను ఎంఈఓ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు వేమగిరి నూకరాజు, నాగన్నదొర, జయశ్రీ, పి.విజయ, శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు ఎన్‌వీఎస్ ఆచార్యులు, నానాజీ, సీఆర్పీలు శేఖర్, అప్పారావు, దేవి, జ్యోతిపాల్గొన్నారు.

కరుణించిన వరుణుడు

కోటవురట్ల, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో ప్రజలు వర్షం ఉపశమనం కలిగింది. దుక్కులు దున్ని విత్తనాలు వేసిన తరువాత నారు ఎదుగుతున్న తరుణంలో వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈస్థితిలో శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం చేలకు మేలు చేసింది.

ప్రసాదరావుకు బెస్ట్ చీఫ్ ఇంజనీర్ అవార్డు



జాతీయ షుగర్ నిర్వాహకుల నుంచి అవార్డు అందుకుంటున్న ప్రసాదరావు

పాయకరావుపేట, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : పాయకరావుపేటలోని తాండవ షుగర్స్ ఇన్‌చార్జి ఎండీ, గోవాడ షుగర్స్ చీఫ్ ఇంజనీర్ పులుగు ప్రసాదరావు ప్రముఖ జాతీయస్థాయి జర్నల్ భారతీయ షుగర్స్ సంస్థ నుంచి ప్రతిష్ఠాత్మకమైన బెస్ట్ చీఫ్ ఇంజనీర్ షుగర్ మిల్ అవార్డును అందుకున్నారు. దేశంలోని సహకార, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న చక్కెర కర్మాగారాలకు సంబంధించి 'ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ టిప్స్ ఆఫ్ యంగ్ ఇంజనీర్స్' పేరిట తాను రచించిన ఆర్టికల్ ద్వారా అవార్డుకు ఎంపికచేసినట్టు ఆయన తెలిపారు. గురువారం మహారాష్ట్రలోని కోల్హాపూర్‌లో జరిగిన సంస్థ 49వ వార్షిక సమావేశంలో సంస్థ నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డుని అందుకున్నట్టు ఆయన వివరించారు.

వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి


మాట్లాడుతున్న తహశీల్దార్ సత్యనారాయణ

మునగపాక, జూలై 19 (ఆంధ్రజ్యోతి): వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తహశీల్దార్ పి.సత్యనారాయణ కోరారు. తన కార్యాలయంలో శనివారం పలు వివాదాలపై ఫిర్యాదు దారులు, ప్రతివాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంతాలకు పోయి ఏళ్ల తరబడి కోర్టులు, పోలీసు స్టేషన్ల చుట్టూ అన్ని విధాలుగా నష్టపోతారని చెప్పారు. సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

'అమలుకాని హామీలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి'

కోటవురట్ల, జూలై 19 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో అమలుకాని హామీలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని మాజీ ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కంబాల జోగులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పరంగా గ్రామస్థాయి, మండలస్థాయి కమిటీలు త్వరలో వేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ ఇక నుంచి తంగేడు రాజులంతా ఐక్యతగా ఉండి పార్టీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ సాగి సీతబాబు, వైసీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేశ్, సిద్దాబత్తుల సత్తిబాబు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా 'చిక్కాల'


చిక్కాల రామారావు

పాయకరావుపేట రూరల్, జూలై 19(ఆంధ్రజ్యోతి): వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని పెంటకోటకు చెందిన చిక్కాల రామారావు నియమితులయ్యారు. శనివారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. చిక్కాల రామారావు వైసీపీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఈయన గతంలో జడ్పీ ఫ్లోర్ లీడర్‌గా , జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌గా, ఉత్తరాంధ్ర రైతు విభాగం కన్వీనర్‌గా, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులుగా పనిచేశారు. ఆయన రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికకావడంపై నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

అదనపు భూ సేకరణ వద్దు

» కాగితలో రైతుల ఆందోళన



కాగిత సచివాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

నక్కపల్లి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాగిత రెవెన్యూలో అదనపు భూ సేకరణ చేయవద్దని డిమాండ్ చేస్తూ రైతులు శనివారం ఆందోళన చేశారు. గ్రామ సచివాలయం నుంచి జాతీయ రహదారి వరకు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరంనక్కపల్లి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి అధికారులకు వినతి పత్ర మిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ కాగిత జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తుండగా ఆర్సిలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ కోసం ఫేజ్-2లో కాగిత రెవెన్యూ పరిధిలో ఉన్న భూములన్నింటినీ సేకరించాలని నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఇప్పటికే స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కోసం వేంపాడు, డీఎల్ పురం, రాజయ్యపేట, అమలాపురం తదితర గ్రామాల పరిధిలో 2,400 ఎకరాలను ప్రభుత్వం సేకరించిందన్నారు. స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్ ఏర్పాటు కోసం కాగిత రెవెన్యూలో అదనంగా భూములు సేకరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండడాన్ని కాగిత గ్రామస్థులు ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. గ్రామంలో 70 శాతంపైగా నిరక్షరాశ్యులు, స్టీల్‌ప్లాంట్‌లో పని చేసేందుకు అవసరమైన అర్హతలు లేనివారే కావడంతో ప్రభుత్వం భూములిచ్చిన రైతులకు కంపెనీలో ఉద్యోగాలు ఇస్తామని ఆశపెట్టినా అది వీలుకానందున అధికారులు కాగిత రెవెన్యూలో అదనపు భూ సేకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.రాజేశ్, సీపీఎం నాయకుడు ఎం.అప్పలరాజుతో పాటు డి.శివ, పి.బాబ్జీ, డి.ఉమా, కొప్పిశెట్టి అప్పారావు, సగుర్తి సత్తిబాబు, పి.సురేశ్, పి.నరేశ్, డి.వాసు, జి.గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.


పెట్టుగోళ్లపల్లిలో కొబ్బరి మొక్క నాటుతున్న పీడీ సచిదేవి



పాయకరావుపేటలో ర్యాలీ చేస్తున్న అధికారులు, సిబ్బంది

ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి

» స్వచ్ఛాంధ్ర ర్యాలీలో డీఆర్‌డీఏ పీడీ సచిదేవి

ఎస్. రాయవరం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెట్టుగోళ్లపల్లి గ్రామంలో శనివారం స్వచ్ఛం ధ్రా కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి, డీఆర్‌డీఏ పీడీ సచిదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే, ప్లాస్టిక్ వాడకం అనర్థాలపై స్థానిక పాఠశాల విద్యార్థులు నాటిక ద్వారా అవగాహన కల్పించారు. తరువాత పారిశుధ్య కార్మికులను సత్కరించారు. గ్రామంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంతోపాటు అంగనవాడీలో పిల్లల హాజరు తనిఖీ చేశానేజ అనంతరంఆవరణలో కొబ్బరి మొక్కను నాటారు. టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహమూర్తి, కొరుప్రోలు పీఏసీఎస్ చైర్‌పర్సన్ గుర్రం రామకృష్ణ, ఏపీఎం శివప్రసాద్, ఏవో సౌజన్య తదితరులు పాల్గొన్నారు.తిమ్మాపురంలో నిర్వహించిన కార్యక్రమలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

పాయకరావుపేట: కాలుష్య నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల పరిషత్ కార్యాలయం ఏఓ సీహెచ్‌ఆర్‌కే వర్మ తెలి పారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ గుమస్తా లు కుమార స్వామి, వరహాలుతోపాటు సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పాయకరావుపేట రూరల్: ప్లాస్టిక్‌ను నిషేధించి కాలుష్యం నుంచి దూరం కావాలని పంచాయతీ కార్యదర్శి వై.వి. సత్యనారాయణ అన్నారు. శ్రీరాంపురంలో శనివారం గ్రామ సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

కోటవురట్ల: మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. మండలపరిషత్ ఆవరణలో చెత్తను తొలగించే కార్యక్రమం చే పట్టారు. రా ష్ట్రాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుతామని ఎంపీడీవో చంద్రశేఖర్ ప్రతిజ్ఞ చేయించారు.. టీకే పల్లిలో టీడీపీ మండల అధ్యక్షుడు పెట్ల లిగంనాయుడు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ రఘురాం, గ్రామ కార్యదర్శులు, పాల్గొన్నారు.


శ్రీరాంపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కోటవురట్లలో నినాదాలు చేస్తున్న అధికారులు, సిబ్బంది

ప్రభుత్వ అధికారులపై తప్పుడు ఆరోపణలు తగదు

... 5వ పేజీ తరువాయి

తెలిపారు. అయితే 737 సర్వే నంబరులో 1600 ఎకరాల కొండపోరంబోకు భూమి ఉందన్నారు. ఈ భూమి అంతా ఇప్పటికీ రెవెన్యూ ఆధీనంలోనే ఉందన్న దానికి ఉదాహరణ శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ, అటవీ, జిల్లా సర్వే ఏడీ ఆధ్వర్యంలో జాయింట్ సర్వే ద్వారా హద్దుల సర్వే రాళ్లు వేయడమే ఆధారమన్నారు. వాస్తవాలను తెలుసుకొని నాయకులు మాట్లాడాలని, అంతే గాని తప్పుడు పత్రాలతో, తప్పుడు సమాచారంతో, ఉన్నతాధికారులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మండలాల్లో ప్రభుత్వ భూమి ఎంత ఉందో గుర్తించాలని ఇటీవలే ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు. ఈ నేపథ్యంలోనే 737 సర్వే నంబరులో ప్రభుత్వ భూమిలో ఎంత మంది రైతులు సాగులో ఉన్నారో సర్వే చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకొని వాస్తవాలు మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీటీ నూకరాజు పాల్గొన్నారు.

పరాయి పంచన ఎక్సైజ్ స్టేషన్లు

... 5వ పేజీ తరువాయి

అనుకొని ప్రైవేటు స్థలంలో నిలిపారు. ప్రైవేటు స్థలం యజమాని ఇటీవల దీనిపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆర్డీవోకి ఫిర్యాదు చేశారు. నర్సీపట్నం, చింతపల్లి రోడ్డుకి ఇరువైపులా ఎక్సైజ్ వాహనాలు పార్కింగ్ చేసి ఉంచడం వివాదాస్పదంగా మారింది. వీటి వలన ట్రాఫిక్‌కి ఇబ్బంది కలుగుతోందని, వెంటనే అక్కడ నుంచి తీసేయాలని న్యాయమూర్తి, పోలీసులు అనేక పర్యాయాలు ఎక్సైజ్ సీఐకి చెప్పారు. ఆర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనులకు ఎక్సైజ్ వాహనాలు అడ్డుగా ఉన్నాయని, తక్షణమే అక్కడ నుంచి తొలగించాలని ఆర్అండ్‌బీ అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలో నర్సీపట్నం ఎక్సైజ్ స్టేషన్‌ను వేరే ప్రదేశానికి తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాహనాలు పెట్టుకోవడానికి, కార్యాలయం నిర్మాణానికి ఎకరా స్థలం అవసరం పడుతుందని అధికారులు అంటున్నారు. దీనిపై జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సుధీర్‌ని వివరణ కోరగా జిల్లాలోని ఏడు స్టేషన్లు అద్దె భవనాలలో నడుపుతున్నామని చెప్పారు. చోడవరం స్టేషన్ ఆర్అండ్‌బీ భవనంలో ఉందని తెలిపారు. సొంత భవనాలు అవసరమని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని, గతంలో కూడా ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ తోడ్పాటు

... 5వ పేజీ తరువాయి

ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అంతకు ముందు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, ఇంజనీరింగ్ విభాగపు సిబ్బందితో అనకాపల్లి జోన్‌లో ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. నక్కపల్లి క్లస్టర్‌లో బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్, ఏఎంఎన్ఎస్ ప్రాజెక్టుల పురోగతి గురించి సిబ్బంది, కాంట్రాక్టర్‌లతో సమీక్షించారు. పూడిమడక వద్ద గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు పనుల పురోగతి గురించి సమీక్ష చేశారు. అలాగే ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధి, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన భూ కేటాయింపుల వివరాలు, ప్రాజెక్టుల అమలు గురించి సమీక్ష చేశారు. అనంతరం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అచ్యుతాపురం ఈటీపీ కేంద్రాన్ని సందర్శించి ప్రస్తుత వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం, వ్యర్థాల నిర్వహణ కెపాసిటీ పెంపు గురించి ఆరా తీశారు. అనంతరం బ్రాండిక్స్, యోకోహామా, లారస్ కర్మాగారాలను సందర్శించారు.

వర్షంతో ఉపశమనం

... 5వ పేజీ తరువాయి

చల్లపడి ఉపశమనం పొందారు.

గొలుగొండ మండలంలో..

కృష్ణాదేవిపేట: గొలుగొండ మండలం ఏఎల్‌పురం, చోద్యం, నాగాపురం, లింగంపేట, పాతకృష్ణాదేవిపేట, కొంగసింగి తదితర గ్రామాల్లో శనివారం చిరు జల్లులు కురిశాయి. గత వారం రోజులుగా ఎండతో అల్లాడుతున్న ప్రజలు వాతావరణం ఒక్కసారిగా చల్లబడి పలుమార్లు చిరుజల్లులు పడడంతో ఆనందం వ్యక్తం చేశారు.

చీటీల నిర్వాహకుడి అరెస్టు

... 5వ పేజీ తరువాయి

చేరుకున్నారు. పైడియ్యను తమకు చూపించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు కదిలేది లేదని బైఠాయించారు. వాతావరణం ఉద్రిక్తంగా మారడంతో నిందితుడిని పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధితుల్లో ఐదుగురిని ఆ స్టేషన్‌కు తీసుకువెళ్లి నిందితుడిని చూపించారు. దీంతో బాధితులు శాంతించారు. దీనిపై రూరల్ ఎస్ఐ ఉపేంద్ర విలేకరులతో మాట్లాడుతూ గత నెల 27న చీటీల నిర్వాహకుడు పైడియ్యపై బాధితులు ఫిర్యాదు చేశారని, తమ విచారణలో 115 మంది బాధితులు రూ.67 లక్షల వరకు చీటీలు వేసినట్టు తేలిందన్నారు. శనివారం కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద పైడియ్యను అరెస్టు చేశామని తెలిపారు.

'టిడ్కో' లబ్ధిదారుల జాబితా మార్పుపై సమగ్ర విచారణ

▸▸ పేదల గృహాల నిర్మాణాలపై వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం ▸▸ గత టీడీపీ పాలనలో ఎంపికైన వారి పేర్లు మార్పు దారుణం

▸▸ గృహాల అమ్మకాలు చేపడితే వెనక్కి తీసుకుంటాం ▸▸ టిడ్కో చైర్మన్ అజయ్‌కుమార్

కొత్తూరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు నిర్మించిన టిడ్కో గృహాల నిర్వహణ పూర్తిగా నిర్వీర్యమైందని టిడ్కో చైర్మన్ వేముల పాటి అజయ్‌కుమార్ అన్నారు. అనకాపల్లి మండలం కొండకొప్పాక, సిరసపల్లి, సత్య నారాయణపురం పంచాయతీల్లో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను ఎమ్మెల్యే కొణతాల రామ కృష్ణతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గృహాల్లో ఉన్న మౌలిక వసతులను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరాల్లో ఆర్థికంగా వెనుక బడిన పేదలందరికీ సొంత గృహాలు కల్పించాలనే ఉద్దేశంతో 2014లో టిడ్కో గృహాల నిర్మాణానికి నాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. 2019 వరకు ఈగృహాల నిర్మా ణం శరవేగంగా సాగిందన్నారు. అనకాపల్లిలో మొత్తం 3,416 ఇళ్లను నిర్మించినట్టు చెప్పారు. వీటిలో సత్యనారాయణపురం పంచాయతీలో 2,744 గృహాలు 300, 360, 430 చదరపు గజాల్లో ఇళ్లను నిర్మాణం చేపట్టారన్నారు. కొండకొప్పాక, సిరిసపల్లిలో కూడా 90శాతం పనులు పూర్తి చేసి అప్పగించే సమయంలో 2019లో ఎన్నికల రావడంతో వైసీపీ అధికారంలోకి వచ్చిందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో తయారు చేసిన జాబితా ప్రకారం బ్యాంకులకు నాడు లబ్ధిదారులు డబ్బులు కూడా చెల్లించారని, అయితే వారి పేర్లు రద్దు చేసి వారికి చెందకుండా వైసీపీ హయాంలో వేరొక జాబితాను తయారు చేశారని ఆరోపించారు. దీంతో ముందుగా బ్యాంకులకు చెల్లించి వారంతా కోర్టును ఆశ్రయించడంతో ఆ ఇళ్ల కేటాయింపు నిలిచిపోయిందన్నారు. తాజాగా కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ గతంలో ఎవరికైతే ఇళ్ల కేటాయించారో వారికి మంజూరు చేసే దిశగా పూర్తిస్థాయి విచారణ చేపట్టి తగిన న్యాయం చేస్తామని చెప్పారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న చైర్మన్ అజయ్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తదితరులు

మూడు నెలల్లో టిడ్కో గృహాల్లో మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా గృహాల్లో నివాసం ఉంటున్న పలువురు సమస్యలను చైర్మన్‌తో పాటు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. టిడ్కో గృహాలను పలువురు అమ్ముకుంటున్నారని, అటువంటి వారిపై విచారణ జరిపి ఆయా గృహాలను రద్దు చేస్తామని చైర్మన్ హెచ్చరించారు. అంతేకాకుండా ప్రతి నెలా రేషన్ తీసుకునే విధంగా ప్రత్యేకంగా రేషన్ డిపోను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, అనకాపల్లి జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి, టిడ్కో ఎస్ఈ నర్సింహమూర్తి, ఈఈ డి.ఎన్.ఆర్. సుధాకర్, డీఈ బొత్స సంధ్యారాణి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సంతోష్‌కుమార్, ఏఈ సయ్యద్ అహ్మద్‌షా, కూటమి నాయకులు దూలం గోపీ, మంగ ఈశ్వర్, జగదీష్, అప్పికొండ గణేష్, వేగి గోపీకృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, గొంతిన శ్రీనివాసరావు, మళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూకాంబికను దర్శించుకున్న చైర్మన్, ఎమ్మెల్యే

అనకాపల్లి టౌన్ : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని టిడ్కో చైర్మన్ అజయ్‌కుమార్ శనివారం దర్శిం చుకున్నారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో కలిసి ఆలయానికి వచ్చిన ఆయనకు ఈవో కె.ఎల్.సుధారాణి, మాజీ చైర్మన్ పీలా నాగశ్రీను, అర్చకులు స్వాగతం పలికారు. పూజల అనంతరం వారికి అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.

గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

▸▸ కశింకోట మండల సమావేశంలో పలువురు సభ్యులు వినతి



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కలగ లక్ష్మి

కశింకోట, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. శనివారం ఇక్కడి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కలగ లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెరకాం సర్పంచ్ చినదేముళ్ళు మాట్లాడుతూ కొద్ది రోజులుగా వ్యవసాయానికి అందించే ఉచిత విద్యుత్ సక్రమంగా సరఫరా కావడం లేదని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఈపీడీసీఎల్ ఏఈ నాయుడును కోరారు. తీడ సర్పంచ్ చిరికి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలోని జగనన్న కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని విన్నవించారు. తాళ్లపాలెం ఎంపీటీసీ లగిశెట్టి భవానీ, వై.తుని సర్పంచ్ కొప్పాక నాగమణి మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా పైప్‌లైన్లు వేసినప్పటికీ మంచినీరు రాలేదన్నారు. నాణ్యత లేని పైపులు వాడడంతో మరమ్మతులకు గురయ్యాయన్నారు. వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వహణ జోరుగా సాగుతోందని వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా తొలుత ఎంపీపీ కలగ లక్ష్మి మాట్లాడుతూ ఉగ్గినపాలెం రెవెన్యూలో నిర్మించనున్న సుజల స్రవంతి ప్రాజెక్టు నిమిత్తం గతంలో రైతుల నుంచి భూ సేకరణకు చర్యలు చేపట్టారని, అయితే మధ్యలో ప్రాజెక్టు ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వంలో భూ సేకరణకు చర్యలు చేపట్టారని అందులో భాగంగా ప్రస్తుతం భూ సరిహద్దుల్లో తేడాలు రావడంతో రైతుల సమక్షంలో రీసర్వే నిర్వహించాలని కోరారు. అలాగే గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఆమె సూచించారు. ఉగ్గినపాలెం సర్పంచ్ కలగ గున్నయ్యనాయుడు మాట్లాడుతూ సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్వాసిత రైతులు నాలుగు వందల మంది ఉన్నారని, వారందరికీ తగిన పరిహారం అందే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. అనంతరం పలువురు సభ్యులు సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వి.వి.రవికుమార్, తహశీల్దార్ తిరుమలరావు, జడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, పశువైద్యాధికారిణి చైతన్యమణి, వైస్ ఎంపీపీలు పెంటకోట జ్యోతి, నమ్మి మీనా, మండల వ్యవసాయాధికారిణి స్వప్నలతో పాటు ఆయా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పల్గొన్నారు.

కల్తీ మద్యంపై సమగ్ర విచారణ జరపాలి : ఐద్వా

పరవాడ, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం పరవాడ కొత్త కాలనీ కేంద్రంగా వెలుగుచూసిన కల్తీ మద్యం తయారీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం డిమాండ్ చేశారు. ఇక్కడి మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ఈ అంశంపై ఆందోళన చేపట్టిన అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. కల్తీ మద్యం తయారీ కేంద్రంపై ఈ నెల రెండున ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారులు దాడులు జరిపి కేవలం ఇద్దరిని మాత్రమే అరెస్టు చేశారన్నారు. ఈ వ్యవహారంలో అసలు దోషులను కాపాడేందుకు ఎక్సైజ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు బంగారమ్మ, అన్నపూర్ణ, నాగదేవి, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

'నిబంధనల మేరకే చెరువులో తవ్వకాలు'

సబ్బవరం, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెదగొల్లలపాలెం రాయపురాజు చెరువులో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అనడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందలి వెంకటరమణ అన్నారు. శనివారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ రాయపురాజు చెరువు గర్భం గొల్లలపాలెం, నంగినారపాడు గ్రామాల పరిధిలో ఉందన్నారు. ఈ రెండు గ్రామాల రైతులు ఈ చెరువు మట్టిని వినియోగించుకోవచ్చునన్నారు. ఈ విషయం తెలియక మాజీ ఎమ్మెల్యే గురువారం నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. నంగినారపాడులో 47 సెంట్ల భూమిని కప్పుకునేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు అనుమతులు ఇచ్చారని వివరించారు. నిబంధనల ప్రకారమే రైతులు మట్టిని తోలుకుంటున్నారని తెలిపారు.

పశువులకు థైలేరియా టీకా తప్పనిసరి

సబ్బవరం, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : మూడు నెలలు దాటిన ప్రతి పశువుకు థైలేరియా టీకా వేయించాలని జిల్లా పశుసంవర్థక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ వి.చిట్టినాయుడు అన్నారు. మండలంలోని బోదువలస, పెదనాయుడుపాలెం గ్రామాల్లో శనివారం పశువులకు టీకాల వేసే ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. థైలేరియా అనేది పశువులకు సోకే భయంకరమైన వ్యాధిగా పేర్కొన్నారు. దీని నుంచి పశువులను రక్షించుకునే చర్యల్లో భాగంగా ఈ టీకాను వేయించాలని పాడి రైతులకు సూచించారు. ఇప్పటి వరకు మండలంలో 2350 పశువులకు టీకాలు వేసినట్టు డాక్టర్ ఉషాకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుల్లేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ గొల్లు అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రోగిని పరామర్శిస్తున్న డాక్టర్ డీడీ నాయుడు

అనకాపల్లి టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ వైద్యాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ డీడీ నాయుడు అన్నారు. ఆసుపత్రిలోని పలు వార్డులను శనివారం పరిశీలించి, రోగులను పరీక్షించారు. వర్షాలు కురుస్తుండడంతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి వల్ల అధిక జ్వరం, తలనొప్పి, కండరాలు నొప్పి, కంటి నొప్పి వంటివాటితో పాటు ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గుతుందని, ఈ లక్షణాలున్న వారు వెంటనే ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకోవాలన్నారు. ప్రధానంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట పలువురు వైద్య సిబ్బంది ఉన్నారు.

వైరల్ జ్వరాల అదుపునకు చర్యలు

▸▸ దగ్గు, జలుబు, ఒంటి నొప్పులు ఉంటే పీహెచ్‌సీల్లో వైద్య సేవలు పొందాలి

▸▸ డీఎంహెచ్‌వో డాక్టర్ హైమావతి

అనకాపల్లి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అక్కడక్కడా విస్తరిస్తున్న వైరల్ జ్వరాల అదుపునకు అప్రమత్తంగా ఉన్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎం.హైమావతి సూచించారు శనివారం ఆమె 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం వైరల్ జ్వరాలు మాత్రమే ఉన్నాయన్నారు. దగ్గు, జలుబు, ఒంటి నొప్పులు లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని పీహెచ్‌లో వైద్యాధికారులను సంప్రదించి వారి సూచనల మేరకు మందులు వాడాలన్నారు. అక్కడక్కడా మలేరియా, డెంగ్యూ, చికన్‌గున్యా జ్వర లక్షణాలు కనిపిస్తున్నా, వ్యాధి నిర్ధారణ జరగడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాతవరం మండలంలో గతవారం రోజులుగా జ్వరాల అదుపునకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. మండలంలో రెండు పీహెచ్‌సీల పరిధిలో ఏఎన్ఎం, ఆశ, హెల్త్ వర్కర్లు, వైద్యులతో కూడిన 17 బందాలను ఏర్పాటు చేశామన్నారు. ఆయా బృందాలు 31 పంచాయతీలు, 82 గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి స్క్రీనింగ్ టెస్టులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. శుక్రవారం నాటికి 54 వేల మంది నుంచి రక్తపూతలు సేకరించగా 72 మందికి వైరల్ జ్వరాలు ఉన్నాయని, కేవలం ఏడు గురుకి మాత్రమే చికున్‌గన్యా జ్వరాలున్నట్లు నిర్ధారించి వారికి మం దులు అందుజేశామని వివరించారు. డెంగ్యూ, మలేరియా టెస్టులు నిర్వహించినా ఒక్క కేసు కూడా నిర్ధారణ కాలేదన్నారు. నాతవరం మండలంలో వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉన్నందున వైద్య శిబిరాలు కొనసాగించాలని సిబ్బందిని ఆదేశించామని తెలిపారు. సాధారణంగా వర్షాకాలంలో వైరల్, కీటక జనిత వ్యాధులు సంక్రమిస్తుంటాయన్నారు. ప్రజల అవగాహన, భాగస్వామ్యంతో కీటక జనిత రోగాలను అరికట్టవచ్చునని చెప్పారు. జిల్లాలో నాతవరం, గొలుగొండ, రోలుగుంట మండలాల్లో వైరల్ జ్వరపీడితులు ఉన్నారని పేర్కొన్నారు. అన్ని పీహెచ్‌సీల పరిధిలో ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాల్లో వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పీహెచ్‌సీల్లో మందులు కొరత లేకుండా చర్యలు చేపట్టామని, అవసరమైతే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి రక్తపూతలు సేకరించి, వ్యాధి నిర్ధారణ జరిగితే మందులు పంపిణీ చేయాలని ఆదేశించామన్నారు. ఏజెన్సీ సబ్ ప్లాన్ మండలాల్లో జ్వరాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో దోమతెరలు పంపిణీకి అవసరమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు. దోమల నివారణకు మందు పిచికారీ చేయిస్తున్నామని, అంతే కాకుండా మురుగు కుం టల్లో దోమల ఉత్పత్తి కాకుండా చర్యలు చేపట్టాలని అన్ని పీహెచ్‌ల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ఆమె వెల్లడించారు.



వాడపల్లికి బస్సు సర్వీస్ ప్రారంభం

అనకాపల్లి టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : రాజమండ్రి సమీపంలోని వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం అనకాపల్లి ఆర్టీసీ డిపో నుంచి ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ప్రారంభమైంది. 26 మంది భక్తులు బయల్దేరి వెళ్లారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రసిద్ధి చెందడంతో ఇప్పటి వరకు బస్ సౌకర్యం లేక అనకాపల్లి పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ప్రత్యేక వాహనాల్లో కుటుంబ సమేతంగా వెళ్లి వస్తున్నారు. ఇది గుర్తించిన ఆర్టీసీ డీపీటీవో వి.ప్రవీణ అక్కడికి బస్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రతి శనివారం ఈ బస్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు.

22 నుంచి గ్రామాల్లో ఆధార్ నమోదు

సబ్బవరం, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు ఎంపీడీవో పి.పద్మజ తెలిపారు. 22న గొటివాడ, తవ్వవానిపాలెం, 23న ఆరిపాక, వంగలి, 24న నారపాడు-1, సబ్బవరం-4, 25న సబ్బవరం-1, గొల్లలపాలెం గ్రామాల్లో ఏర్పాటు కానున్న ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి

స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో డీఈవో అప్పారావునాయుడు



అరిపాక స్కూల్ కాంప్లెక్ సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో

సబ్బవరం, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాలని డీఈవో గిడ్డి అప్పారావునాయుడు అన్నారు. మండలంలోని సబ్బవరం ప్రభుత్వ పాఠశాల, ఆరిపాక, నంగినా రపాడు, తవ్వవానిపాలెం జడ్పీ హైస్కూల్, కస్తూర్బా పాఠశాల, గురుకుల పాఠశాలల్లో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమీవేశాలు నిర్వహించారు. ఆరిపాక జడ్పీ హెచ్ఎస్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఈవోలు లక్ష్మణరావు, ఎం.జె.రవీంద్రబాబు, సబ్బవరం క్లస్టర్ ఇన్‌చార్జి ఎస్. తిరుమలరావు, కేజీబీవీ ఎస్‌వో సంధ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

డైట్‌లో ఘనంగా పట్టభద్రుల దినోత్సవం



విద్యార్థినికి సర్టిఫికెట్ అందిస్తున్న స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ రామ్మోహనరావు

అనకాపల్లి టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీరింగ్ విద్యార్థుల పట్టభద్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ కె.రామ్మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ సామర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ప్రాం గణ నియామకాల్లో అనేక బహుళ జాతీయ సంస్థల్లో ఉద్యోగాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్ ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ శ్రీధర్, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా కార్యవర్గం

తుమ్మపాల, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : బహుజన సమాజ్‌వాది పార్టీ జిల్లా కార్యవర్గాన్ని శనివారం అనకాపల్లిలో ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా ఇన్‌చార్జిలుగా సూదికొండ మాణిక్యాలరావు, పండూరి దుర్గారావు, జిల్లా అధ్యక్షుడిగా గంటా సూరిబాబు, ఉపాధ్యక్షుడిగా కంకణాల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా పరవాడ అప్పారావు, కార్యదర్శిగా తాటిపూడి గురుమూర్తి, కోశాధికారి తత్తర నూకరాజు, జిల్లా అడ్వయిజర్లుగా వి.సత్యనారాయణ, జి.సుహాసిని ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

పోగొట్టుకున్న బ్యాగు గంటలో అప్పగింత

కశింకోట, జూలై 19 ఆంధ్రజ్యోతి) : ఆటోలో పోగొట్టుకున్న బ్యాగును గంటలో బాధితురాలికి కశింకోట పోలీసులు అప్పగించారు. ఈ సంఘటనకు సంబంధించి సీఐ అల్లు స్వామినాయుడు తెలిపిన వివరాలివి. శనివారం రాత్రి ఏడు గంటలకు అనకాపల్లి ప్రాంతానికి చెందిన బి.రేష్మ కశింకోట నుంచి ఆటోలో అనకాపల్లికి వెళ్లారు. ఆటో దిగిన తరువాత అందులో తన బ్యాగును మర్చిపోయారు. దీంతో తిరిగి కశింకోట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వెంటనే ఫిర్యాదు చేశారు. ఆ బ్యాగులో రెండు సెల్‌ఫోన్లను, రూ. ఎనిమిది వేల నగదు ఉన్నట్టు పేర్కొన్నారు. వెంటనే హెడ్ కానిస్టేబుల్ మధుబాబు, కానిస్టేబుల్ మహేష్ ఐటీ కోర్ సహాయంతో బ్యాగు ఉన్న ఆటోను గుర్తించి బాధితురాలికి అప్పగించారు. సీఐ సిబ్బందిని అభినందించగా, సదరు మహిళ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా దిలీప్‌కుమార్



అనకాపల్లి టౌన్, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా దంతులూరి దిలీప్‌కుమార్‌ను నియమిస్తూ పార్టీ అధిష్ఠానం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఈయన ఇదే పదవిలో కొనసాగుతున్నారు. మరోసారి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థి అదృశ్యం పై ఫిర్యాదు



సాయి స్వాతిక్

పరవాడ, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం పర వాడ సినిమాహాల్ జంక్షన్‌కు చెందిన కూండ్రపు సాయి స్వాతిక్ అనే పదిహేనేళ్ల విద్యార్థి అదృశ్యంపై తల్లిదండ్రులు శనివారం సాయంత్రం పరవాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి సీఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాలివి. సినిమాహాల్ జంక్షన్‌లో నివాసముంటున్న కూండ్రపు సత్యా రావు కుమారుడు సాయి స్వాతిక్ ఓ ప్రైవేట్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. ఇంట్లో అలిగి శనివారం మధ్యాహ్నం ఒంటిగంటన్నర సమయంలో లెటర్ రాసి బయటకు వెళ్లిపోయాడు. దీనిపై తండ్రి ఫిర్యాదు మేరకు సీఐ మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాడవాడలా కోలాహలంగా 'స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర'



సబ్బవరం మండలం మొగలిపురంలో చెత్త ఊడుస్తున్న గండి బాబ్జీ

అనకాపల్లి టౌన్/ కలెక్టరేట్, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ఇక్కడ స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె. చక్రవర్తి ఆధ్వర్యంలో జోనల్ కార్యాలయ ఆవరణను సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ హైమావతి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పరిసరాల పరిశుభ్రత పాటించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌ఏటీవో డాక్టర్ బాలాజీ, డాక్టర్ చంద్రశేఖర్‌దేవ్, రామచంద్రరావు, లక్ష్మీనారాయణ, శేషుకుమార్, ఎస్. రమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎన్టీఆర్ వైద్యాలయం ఆవరణలో సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు ఆధ్వర్యంలో సిబ్బంది, ఆర్టీసీ డిపోలో సిబ్బంది పరిసరాలను తీర్చిదిద్దారు. డీపీటీవో వి.ప్రవీణ, ఏడీఎం జీవీ గౌరి, పి.మల్లేశ్వరరావు, డిపో సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలావుంటే, కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో శనివారం స్వచ్ఛాంధ్ర .. స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆవరణలో కలెక్టరేట్ పరిపాలనాధికారి టి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఎం.దేవప్రసాద్ మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతకు అంతా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణను శుభ్రపర్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు బాల సూర్యారావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తుమ్మపాల : ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మం డల ప్రత్యేకాధికారిణి సుబ్బలక్ష్మి అన్నారు. తుమ్మపాలలో నిర్వహించిన స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్రకు ఆమె హాజరై మాట్లాడారు. అనంతరం సిబ్బందితోకలిసి ఆవరణను శుభ్రపర్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆశాజ్యోతి, పంచాయతీ ఈవో ఈశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇక్కడి ఏఎంఏఎల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్‌కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కర్యక్రమాన్ని కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించడంతో పాటు ప్లాస్టిక్ వాడకానికి అంతా దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్య తని ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ అన్నారు. మండలంలోని మొగలిపురంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామస్థులతో కలిసి వీధుల్లో చెత్తను ఊడ్చి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ సర్వేక్షన్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇం దులో అంతా భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మొక్కలు నాటి, అం దరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, ఈవోపీఆర్డీ చైతన్య, సర్పంచ్ గండి అరుణ, టీడీపీ మండల అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు, సాయినాథరావు, బొండా సత్యారావు, దాసరి రమణ, బంగారు నాయుడు, నానాజీ, బి.అప్పారావు, రామకృష్ణరాజు, కార్యదర్శి రజినీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


అరకులోయలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా ప్రతిధులు, అధికారులు


చింతపల్లి మండల పరిషత్‌తో మొక్క నాటుతున్న ఎంపీపీ


ముంచంగిపుట్టులో ర్యాలీ..

ప్లాస్టిక్ నిషేధంతోనే పర్యావరణానికి పరిరక్షణ

అరకులోయ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): పర్యాటక ప్రాంతంగా ప్రాచుర్యం పొందిన అరకులోయలో ప్లాస్టిక్, పాలిథిన్ పూర్తిగా నిషేధం అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు హెచ్చరించారు. శనివారం పట్టణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ, పంచాయతీ అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ దాసుబాబు, ఎంపీటీసీ సభ్యులు ఆనందరావు, భీమరాజులు, పంచాయతీ సిబ్బంది బృందాలుగా విడిపోయి దుకాణాల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. నాలుగురోడ్ల కూడలివద్ద మానవహారం నిర్వహించారు. పిట్టమామిడివలస టీడబ్ల్యూ ప్రైమరీ పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో టీడీపీ నాయకుడు కిల్లో నాగరాజు, టీచర్లతో కలిసి పాల్గొన్నారు. పాఠశాల పరిశరాలను శుభ్రదం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొర్రా పూలమతి, దొర మంజుల, జన్నినాని, దొరలక్ష్మి పాల్గొన్నారు.

కొయ్యూరు: గ్రామాలలో పారిశుధ్య మెరుగుకు కృషి చేయాలని ఎంపీడీవో వీడీకే ప్రసాద్ కోరారు. శనివారం కొయ్యూరు, రాజేంద్రపాలెం తదితర పంచాయతీలలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. రాజేంద్రపాలెం పీహెచ్‌సీలో సిబ్బంది ఆసుపత్రి ఆవరణలో తుప్పలు తొలగించారు. సర్పంచ్‌లు బాలరాజు, పీటా సింహాచలం, బీజేపీ నేత మేడిబోయిన చిన్న సీహెచ్ వో ప్రశాంత్, ఈవోపీఆర్‌డీ నాయుడు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: గ్రామాల పరిశుభ్రతకు ప్రతి ఒకరు సహకరించాలని స్థానిక ఎంపీపీ కోరాబు అనుషదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని మండల పరిషత్ అధికారులు నిర్వహించారు. తొలుత అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ దుకాణాలకు ప్లాస్టిక్‌ని విక్రయించరాదని నోటీసులు జారీ చేశారు. మండల పరిషత్ ఆవరణలో మొక్కలు నాటారు. జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో సీహెచ్ సీతా మహాలక్ష్మి, తహసీల్దార్ ఆనందరావు, ఏఈఈ లోకేశ్, ఎంఈవో బోడంనాయుడు, సర్పంచ్ దురియా పుష్పలత, టీడీపీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, రీమల ఆనందరావు, కార్యదర్శి లక్ష్మీకుమార్ పాల్గొన్నారు.

సీలేరు: జీకేవీధి మండలం సీలేరులో శనివారం స్థానిక జెన్‌కో అధికారులు, జూనియర్ కాలేజీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జెన్‌కో కార్యాలయం, పార్కుల, కాలేజీ పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్‌ని వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో జెన్‌కో ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఈలు శ్రీనివాసరెడ్డి, రాజేంద్రప్రసాద్, ఏడీ ఈలు జైపాల్, ఏఈ సురేశ్, కాలేజీ ప్రిన్సిపాల్ శంకరరావు, జెన్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

హుకుంపేట: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువుల వాడకం నిషేధించాలని స్థానిక ఎంపీపీ కూడా రాజుబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి వారపు సంత వరకు విద్యార్థులు, అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జి.మాడుగుల:ఎంపీడీవో ఎస్.డేవిడ్ రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్వచ్ఛంధ్రా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాల్లో జరిగే వారపు సంతల్లో ప్లాస్టిక్ వాడాకాన్ని నిషేధించాలని కోరారు. అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బాబురావుపడాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్, సీడీపీవో బాలమణి దేవి, ఏపీవో ఎస్.కొండబాబు, నేతలు పాల్గొన్నారు.


జి. మాడుగులలో అవగాహన ర్యాలీలో అధికారులు

ముంచంగిపుట్టు: ప్లాస్టిక్ వాడకానికి అందరూ దూరంగా ఉండాలని ఎంపీడీవో వి.సూర్యనారాయణమూర్తి అన్నారు. శనివారం స్థానిక వారపు సంతలో ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.కవర్లను విక్రయిస్తున్న వినియోగిస్తున్న వ్యాపారులకు రూ.5వేలు చొప్పున జరిమానా వేశారు. తహసీల్దార్ కె.శంకరరావు, ఏపీవో వెంకటేశ్వరరావు, ఏవో మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించాలని స్థానిక ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ అన్నాజీరావు, డిప్యూటీ ఎంపీడీవో రమేశ్, సర్పంచ్ సుభద్ర, ఆర్ఐ సత్యనారాయణ, కార్యదర్శి బాలక్రిష్ణ పాల్గొన్నారు.

పెదబయలు తహశీల్దార్‌గా త్రినాథనాయుడు స్వీకరణ



పెదబయలు, జూలై 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌గా వంజంగి త్రినాథరావునాయుడు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో అలూరి జిల్లా కేంద్రం అయినా పాడేరు మండల తహసీల్దార్‌గా పనిచేశారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన పెదబయలు వచ్చారు. 2002- 2024 మధ్యలో ఇక్కడి రెవెన్యూ కార్యాలయంలో ఆయన పనిచేసిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంకితభావంతో రెవెన్యూ సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ రంగారావు, ఆర్ఐ పూర్ణయ్య పాల్గొన్నారు.

యు.చీడిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారిగా అల్తాఫ్


విధుల్లో వైద్యాధికారి అల్తాఫ్

కొయ్యూరు, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో యు. చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా అల్తాఫ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి జయప్రకాష్ ఇటీవల బదిలీపై నక్కపల్లి వెళ్లిపోయారు. ఆయన స్థానంలో నూతనంగా అనంతపురం నుంచి అల్తాఫ్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు.

'హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌తో ముప్పే'


గిరిజనులతో మాట్లాడుతున్న కిల్లో సురేంద్ర

అనంతగిరి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): గిరిజన గ్రామాలకు ముప్పువాటిల్లే హైడ్రో పవర్ ప్రాజెక్టులకు అనుమతులు వెంటనే రద్దు చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర అన్నారు.. మండలంలోని గుమ్మకోట పంచాయతీ గుజ్జెలి గ్రామంలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెదకోట, చిట్టంపాడు, గుజ్జెలి వద్ద హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌ల నిర్మాణంతో గిరిజనులు తీవ్రంగా నష్టపోతారన్నారు.ఈ కార్యక్రమంలోని జడ్పీటీసీ సభ్యుడు దీసరి గంగరాజు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం


సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు

జి.మాడుగుల, జూలై 19 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ కార్యర్శుల సంఘం మం డల అధ్యక్ష, కార్యదర్శులుగా ఆర్. రవిశాస్త్రి, కె.చిన్ననాయుడులను ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం నిర్వహించిన సంఘం ఎన్నికల్లో వీరిని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యర్శుల గౌరవ అధ్యక్షుడిగా డి.విజయరాజు ఎంపిక చేశారు. కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు చెప్పారు.

నేడు మోదకొండమ్మ శకాంబరి ఉత్సవం

పాడేరు: స్థానిక మోదకొండమ్మ ఆలయంలో ఆదివారం శాకంబరి ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పాలమామిడిలో ప్రత్యేక వైద్యశిబిరం

» 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్


జ్వరపీడితులకు చికిత్స అందిస్తున్న లాజంగి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

చింతపల్లి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంజలి శనివారం పంచాయతీ పాలమామిడి గ్రామంలో తాజంగి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. జ్వరబాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో జ్వరంతో ఓ బాలిక మృతి చెందడం, పలువురు జ్వరాలతో బాధపడుతుండడంతో 'ఆంధ్రజ్యోతి'లో 'పాలమామిడిలో జ్వరాలు విజృంభణ' శీర్షిక శనివారం కథనం ప్రచురించింది. కలెక్టర్ ఏఎస్ దినేశ్ కుమార్, డీఎంహెచ్‌వో విశ్వేశ్వరనాయుడు స్పందించారు. వారి ఆదేశాలపై వైద్య సిబ్బంది గ్రామాన్ని సందర్శించారు. జ్వరాలతో ఉన్న గిరిజనులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మరో రెండు రోజులు గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని కొనసాగిస్తామనితెలిపారు. ఈకార్యక్రమంలో ఏఎంవో నీలకంఠం నాయుడు, మలేరియాయూనిట్ అధికారి బుక్కా చిట్టిబాబు, ఎంటీఎస్ గుమ్మ యుగంధర్, దేవి నాయుడు పాల్గొన్నారు.

నిరాడంబరంగా ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో జన్మదిన వేడుకలు


ఉద్యోగుల మధ్య కేకు కట్ చేస్తున్న అభిషేక్‌గౌడ

పాడేరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే.అభిషేక్‌గౌడ జన్మదిన వేడుకలు ఐటీడీఏ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం నిరాడంబరంగా జరిగాయి. శనివారం ఆయన పుట్టిన రోజని తెలుసుకున్న ఐటీడీఏ ఏపీవో ఎం.వెంకటేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం.హేమలత, డీఎంహెచ్‌వో టి.విశ్వేశ్వరనాయుడు, తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఐటీడీఏ ఉద్యోగుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ఐటీడీఏ మేనేజర్ పరంజ్యోతి, సమాచారశాఖ ఏపీవో పి. రాములు, టైకార్ అసిస్టెంట్ ఎస్.సీతారామయ్య, సిబ్బంది, పాల్గొన్నారు.

డీడీ రజనిపై చర్యలు తీసుకోవాలి: డీఎల్‌వో

చింతపల్లి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): కార్యాలయం దిగువ స్థాయి ఉద్యోగితో వ్యాపారం చేయించి వేధింపులకు గురిచేస్తున్న గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రజనిపై చర్యలు తీసుకోవాలని డీఎల్‌వో రాష్ట్ర కార్యదర్శి కవడం కాసులమ్మ డిమాండ్ చేశారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రూప్-2 క్యాడర్ అధికారి రజని అడ్డదారిలో గ్రూప్-1 క్యాడర్ పోస్టు డీడీగా నియమితులై పలు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ తన కార్యాలయంలో పనిచేస్తున్న నాల్గోవ తరగతి ఉద్యోగి ఉదయ్ సహకారంతో రూ.లక్షల్లో కాఫీ వ్యాపారం చేశారని ఆరోపించారు. తక్షణమే ఆమెపై విచారణ చేపట్టిశాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటూ దిగువ స్థాయి ఉద్యోగి ఉదయ్‌కి రక్షణ కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో డీఎల్‌వో కోఆర్డినేటర్ కాగు వెంకయమ్మ పాల్గొన్నారు.

రోడ్లు మరమ్మతులను పట్టించుకోరా: సీపీఐ

సీలేరు, జూలై 19 , (ఆంధ్రజ్యోతి) : జీకేవీధి మండలంలో ప్రధాన రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నా ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకర విష్ణుమూర్తి విమర్శించారు. శనివారం సీలేరులో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆర్వీనగర్ నుంచి పాలగెడ్డ వరకు ఉన్న రహదారి పూర్తిగా అధ్వాన స్థితికి చేరుకుందని, అలాగే, ధారకొండ నుంచి గుమ్మిరేవుల వెళ్లే మార్గంలో మాదిమళ్ళ వంతెన రెండు వైపులా కోతకు లోనై గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాల గర్భిణులు, ఇతర అత్యవసర రోగులు ఆసుత్రికి చేరాలంటే అవస్థలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.మండల సీపీఐ కార్యదర్శి కవర్ల భగవాన్, గిరిజన సమాఖ్య మండల అధ్యక్షడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యా బోధన సక్రమంగా అందించాలి: ఐసీడీఎస్ పీడీ


కిలగాడ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అంకెలు నేర్పిస్తున్న పీడీ ఝాన్సీభాయ్

ముంచంగిపుట్టు, జులై 19 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా బోధ న ను సక్ర మంగా అందించాలని ఐసీడీఎస్ పీడీ చిట్టపులి ఝాన్సీ భాయ్ అన్నారు. మండలంలో కిలగాడ పంచాయతీ కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రాలు 1, 2లను శనివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, భవనాల పరిస్థితులను పరిశీలించారు. కార్యకర్తలతో మాట్లాడి అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు, బాలింతలతో మాట్లాడి వారికి పలు ఆరోగ్య సూత్రాలను వివరించారు. కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని వారికి సూచించారు. పీడీ పలక పట్టి పిల్లలతో అక్షరాలు దిద్దించారు.

'గిరిజన సంక్షేమ శాఖ డీడీపై ఆరోపణలు తగవు'


మాట్లాడుతున్న టీడబ్ల్యూ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రేగం సూర్యనారాయణ

పాడేరు, జూలై 19(ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ విద్యా శాఖ డిప్యూటీ డైరెక్టర్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని గిరిజన సంక్షేమ శాఖ ఉపా ధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగం సూర్యనారాయణ అన్నారు. టీడబ్ల్యూ డీడీని వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకుని ఇటీవల ఒక సంఘం ప్రచారం చేస్తున్న నేపథ్యంలో శనివారం గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సంఘం, గిరిజన ఉద్యోగుల సంఘం, హెచ్‌ఎంల సంఘం నేతలు సమావేశమై సదరు సంఘం ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. గిరిజన సంక్షేమ శాఖకు చక్కని సేవలందిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ రజనిపై కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదని సదరు సంఘానికి హితవుపలికారు. ఈకార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖి శే షాద్రి, హెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు జీవీవీ.ప్రసాద్, హెచ్.శ్రీనివాస్‌పడాల్, టీడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారావు, నీలకంఠం, రాష్ట్ర కార్యదర్శి ఎస్.సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

'వాహనాల డ్రైవర్లకు కనీస వేతనం ఇవ్వాలి'


జెన్‌కో ఈఈకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

సీలేరు, జూలై 19 , (ఆంధ్రజ్యోతి): సీలేరులో ఏపీ జెన్‌కోకు అద్దె ప్రాతిపదికన (హైయ్యర్) నడుపుతున్న వా హనాల్లో డ్రైవర్లుగా పని చేస్తు న్న వారికి కనీస వేతనంతోపాటు ఈపీఎఫ్, ఈఎస్ఐ వర్తించేలా చర్యలు తీసుకోవాలని యునైటెడ్ ఎల క్ట్రిసిటీ యూనియన్ హైచ్ 176 (సీఐటీయూ) నాయకులు కోరారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఏపీ జెన్‌కో ఈఈ (ఓఅం డ్ఎం) రాజేంద్రప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లకు రావాల్సి న పెయిడ్ హాలిడేస్, ఎర్న్‌లీవ్, వీడిఏ పాయింట్స్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈఈ స్పందించి.. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సీఐటీయూ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమలో సీఐ టీయూ రీజనల్ కార్యదర్శి , అధ్యక్షుడు చింతా రాంబాబు, ఎస్‌కే సుభాన్, బి. లక్ష్మణరావు, టి విష్ణుకుమార్‌రాజు, కో ఆర్డినేటర్ ఎంవీ రమణ, సభ్యులు వి రాము పాల్గొన్నారు.

చింతపల్లి ఏఎంసీ సభ్యులు నియామకం

చింతపల్లి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీచేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కిల్లో ఊర్మిళ, వైస్ చైర్మన్‌గా రొబ్బ యశ్వత్, సభ్యులుగా సేవా ఈశ్వరమ్మ, కినిబిరి వరలక్ష్మి, గొల్లి దేవి, గర్రెంగి రాజేశ్వరి, మొట్టడం శరభన్నదొర, చిందాడి అప్పారావు, చిటికెల కమల, నాతిరెడ్డి చెన్నకేశవ నాయుడు, నంబారి సత్యవతి, పెదిరెడ్ల బేతాళుడు, బండారు సామ్మూర్తి, కిముడు క్రిష్ణమూర్తి, బైడు ప్రమీలను నియమించారు. నూతన కమిటీ వారం రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు: జేసీ

చింతపల్లి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): గిరిజన గ్రామాల్లో తాగు నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు జేసీ, ఇన్‌చార్జి ఐటీడీఏ పీవో డాక్టర్ ఎంజే అభిషేక్ గౌడ అన్నారు. శనివారం మండలంలోని తమ్మంగుల పంచాయతీలో ఆయన పర్యటించారు. గానుడివీధిలో గిరిజన సంక్షేమశాఖ అధికారులు నిర్మించిన మల్టీపర్పస్ భవనాన్ని ఆయన పరిశీలించారు. కేఎస్ దుర్గం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ భవనాన్ని మహిళా సంఘాలు, స్థానిక గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో అంగన్‌వాడీ భవనం లేక ఇబ్బంది పడుతున్నట్టు సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య తెలిపారు. దీంతో నూతన భవనం అందుబాటులోకి వచ్చే వరకు మల్టీపర్పస్ భవనంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో గిరిజనులు తాగు నీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ సీతామహాలక్ష్మి, టీడబ్ల్యూ ఇంజనీర్ యాదకిశోర్ పాల్గొన్నారు.


ఎంపీడీవో, గిరిజనులతో మాట్లాడుతున్న జేసీ, ఇన్‌చార్జి పీవో డాక్టర్ అభిషేక్ గౌడ

అధిష్ఠానం గుర్తింపు హర్షనీయం

» అరకు ఏఎంసీ నూతన చైర్‌పర్సన్ బొరిబొరి లక్ష్మి


ఏఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మి దంపతులను శాలువ కప్పి అభినందిస్తున్న దొన్నుదొర, నాయకులు

అరకులోయ, జూలై 19 (ఆంధ్రజ్యోతి): తొలి నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన తనను అధిష్ఠానం గుర్తించి అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవిని కేటాయించడం ఆనందంగా ఉందని బొరి బొరి లక్ష్మి తెలిపారు. ఏఎంసీ చైర్‌పర్సన్ పదవి వచ్చిన నేపథ్యంలో ఆమె టీడీపీ అరకు అసెంబ్లీ నియోజవర్గ ఇన్‌చార్జి, విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొరను శనివారం అరకులోయలో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఎంసీ దంపతులు దొన్నుదొరను శాలువతో సత్కరించారు. అదే విధంగా నూతన ఏఎంసీ లక్ష్మి దంపతులను దొన్నుదొర పార్టీ నేతలతో కలిసి సత్కరించారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతతో నిర్వర్తించి పనిచేయాలని ఆమెకు దొన్నుదొర సూచించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు చైర్‌పర్సన్‌కు అభినందనలు తెలిపారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి: డీఈవో


సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో బ్రహ్మాజీరావు

పెదబయలు, జూలై 19 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో విద్యాప్రమాణాలు మెరుగుపరచాలని డీఈవో పి. బ్రహ్మాజీరావు అన్నారు. శనివారం తురకలవలస ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పాటించాలని అన్నారు. విద్యార్థుల ఫలితాల పెంపుదలకు సూచనలందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌వో కోటి జయప్రసాద్, సీఆర్పీలు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ


మాట్లాడుతున్న సీఐటీయూ నేత సన్యాసిరావు

అనంతగిరి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక సీపీఎం కార్యాలయం వద్ద శనివారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి సన్యాసిరావు ఆధ్వర్యంలోని రైల్వే కార్మికులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ.. కేకే లైన్ లో పనిచేస్తున్న ట్రాక్‌మెన్, కాంట్రాక్ట్ కార్మికులు, శానిటేషన్ సిబ్బంది ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రూ.26వేల కనీస వేతనం అమలు చేయాలని, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు జీవోను ప్రకారమే వేతనాలందించాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, దమోదర్, కిల్లో మోస్య, పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర

డుంబ్రిగుడ: అందరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్రా సాధ్యమని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి రాంబాబు అన్నారు. శనివారం వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలతోపాటు వయ్యారిభామ మొక్కలను తొలగించారు. ఎంపీడీఓ, ఎంఈవో సుందరరావు, పంచాయతీ కార్యదర్శి గౌతమి డుంబ్రిగుడ కిరాణా షాపుల యజమానుల వద్దకు వెళ్లి పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. పాలిథిన్ కవర్లు విక్రయిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ అధికారులపై తప్పుడు ఆరోపణలు తగదు

... 5వ పేజీ తరువాయి

తెలిపారు. అయితే 737 సర్వే నంబరులో 1600 ఎకరాల కొండపోరంబోకు భూమి ఉందన్నారు. ఈ భూమి అంతా ఇప్పటికీ రెవెన్యూ ఆధీనంలోనే ఉందన్న దానికి ఉదాహరణ శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ, అటవీ, జిల్లా సర్వే ఏడీ ఆధ్వర్యంలో జాయింట్ సర్వే ద్వారా హద్దుల సర్వే రాళ్లు వేయడమే ఆధారమన్నారు. వాస్తవాలను తెలుసుకొని నాయకులు మాట్లాడాలని, అంతే గాని తప్పుడు పత్రాలతో, తప్పుడు సమాచారంతో, ఉన్నతాధికారులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మండలాల్లో ప్రభుత్వ భూమి ఎంత ఉందో గుర్తించాలని ఇటీవలే ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు. ఈ నేపథ్యంలోనే 737 సర్వే నంబరులో ప్రభుత్వ భూమిలో ఎంత మంది రైతులు సాగులో ఉన్నారో సర్వే చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకొని వాస్తవాలు మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీటీ నూకరాజు పాల్గొన్నారు.

పరాయి పంచన ఎక్సైజ్ స్టేషన్లు

... 5వ పేజీ తరువాయి

ఆనుకొని ప్రైవేటు స్థలంలో నిలిపారు. ప్రైవేటు స్థలం యజమాని ఇటీవల దీనిపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆర్డీవోకి ఫిర్యాదు చేశారు. నర్సీపట్నం, చింతపల్లి రోడ్డుకి ఇరువైపులా ఎక్సైజ్ వాహనాలు పార్కింగ్ చేసి ఉంచడం వివాదాస్పదంగా మారింది. వీటి వలన ట్రాఫిక్‌కి ఇబ్బంది కలుగుతోందని, వెంటనే అక్కడ నుంచి తీసేయాలని న్యాయమూర్తి, పోలీసులు అనేక పర్యాయాలు ఎక్సైజ్ సీఐకి చెప్పారు. ఆర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనులకు ఎక్సైజ్ వాహనాలు అడ్డుగా ఉన్నాయని, తక్షణమే అక్కడ నుంచి తొలగించాలని ఆర్అండ్‌బీ అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలో నర్సీపట్నం ఎక్సైజ్ స్టేషన్‌ను వేరే ప్రదేశానికి తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాహనాలు పెట్టుకోవడానికి, కార్యాలయం నిర్మాణానికి ఎకరా స్థలం అవసరం పడుతుందని అధికారులు అంటున్నారు. దీనిపై జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి సుధీర్‌ని వివరణ కోరగా జిల్లాలోని ఏడు స్టేషన్లు అద్దె భవనాలలో నడుపుతున్నామని చెప్పారు. చోడవరం స్టేషన్ ఆర్అండ్‌బీ భవనంలో ఉందని తెలిపారు. సొంత భవనాలు అవసరమని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని, గతంలో కూడా ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ తోడ్పాటు

... 5వ పేజీ తరువాయి

ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అంతకు ముందు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, ఇంజనీరింగ్ విభాగపు సిబ్బందితో అనకాపల్లి జోన్‌లో ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. నక్కపల్లి క్లస్టర్‌లో బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్, ఏఎంఎన్ఎస్ ప్రాజెక్టుల పురోగతి గురించి సిబ్బంది, కాంట్రాక్టర్‌లతో సమీక్షించారు. పూడిమడక వద్ద గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు పనుల పురోగతి గురించి సమీక్ష చేశారు. అలాగే ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధి, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన భూ కేటాయింపుల వివరాలు, ప్రాజెక్టుల అమలు గురించి సమీక్ష చేశారు. అనంతరం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అచ్యుతాపురం ఈటీపీ కేంద్రాన్ని సందర్శించి ప్రస్తుత వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం, వ్యర్థాల నిర్వహణ కెపాసిటీ పెంపు గురించి ఆరా తీశారు. అనంతరం బ్రాండిక్స్, యోకోహామా, లారస్ కర్మాగారాలను సందర్శించారు.

వర్షంతో ఉపశమనం

... 5వ పేజీ తరువాయి

చల్లపడి ఉపశమనం పొందారు.

గొలుగొండ మండలంలో..

కృష్ణాదేవిపేట: గొలుగొండ మండలం ఏఎల్‌పురం, చోద్యం, నాగాపురం, లింగంపేట, పాతకృష్ణాదేవిపేట, కొంగసింగి తదితర గ్రామాల్లో శనివారం చిరు జల్లులు కురిశాయి. గత వారం రోజులుగా ఎండతో అల్లాడుతున్న ప్రజలు వాతావరణం ఒక్కసారిగా చల్లబడి పలు మార్లు చిరుజల్లులు పడడంతో ఆనందం వ్యక్తం చేశారు.

చీటీల నిర్వాహకుడి అరెస్టు

... 5వ పేజీ తరువాయి

చేరుకున్నారు. పైడియ్యను తమకు చూపించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు కదిలేది లేదని బైఠాయించారు. వాతావరణం ఉద్రిక్తంగా మారడంతో నిందితుడిని పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధితుల్లో ఐదుగురిని ఆ స్టేషన్‌కు తీసుకువెళ్లి నిందితుడిని చూపించారు. దీంతో బాధితులు శాంతించారు. దీనిపై రూరల్ ఎస్ఐ ఉపేంద్ర విలేకరులతో మాట్లాడుతూ గత నెల 27న చీటీల నిర్వాహకుడు పైడియ్యపై బాధితులు ఫిర్యాదు చేశారని, తమ విచారణలో 115 మంది బాధితులు రూ.67 లక్షల వరకు చీటీలు వేసినట్టు తేలిందన్నారు. శనివారం కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద పైడియ్యను అరెస్టు చేశామని తెలిపారు.



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల, పక్కన ఎమ్మెల్యేలు

కూటమి పాలనలోనే యువతకు ఉపాధి

▸▸ జాబ్‌మేళాలో మంత్రి రామానాయుడు

చోడవరం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులతో పాటు అందరికీ ఉపాధి అవకాశాల కల్పన కోసం జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నట్టు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో శనివారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జగన్ పాలనతో బెంబేలెత్తిన పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం విడిచివెళ్లిపోవడం వల్ల పరిశ్రమలు లేక యువతకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. బాబు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు నియోజకవర్గంలో గ్రోయిన్లు, చెరువుల అభివృద్ధికి రూ.42 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి గోవిందరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం జాబ్‌మేళా ఆవరణలో రైతులకు రాయితీపై అందించిన డ్రోన్, హైస్కూల్‌లో విద్యార్థుల కోసం ఎంపీ విజయేంద్రప్రసాద్ నిధులతో నిర్మించిన భోజన శాలను మంత్రి ప్రారంభించారు.

ప్రతీ పల్లె స్వచ్ఛంగా మారాలి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

మాకవరపాలెం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ప్రతీ పల్లె స్వచ్ఛంగా మారాలని జిలాల కలెక్టర్ విజయకృష్ణన్ ఆకాంక్షించారు. శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మాకవరపాలెం హైస్కూల్‌లో ప్రారంభించారు. ముందుగా మెక్కలు నాటి హైస్కూల్ నుంచి మాకవరపాలెం వరకు ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య కార్మికులతో ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను ఎలా సేకరిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. గ్రామాల్లోని చెత్త సంపద కేంద్రాల్లో సేంద్రీయ ఎరువులను తయారు చేసి విక్రయించాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి కందిపప్పు, పంచదార తదితర నిత్యావసర సరకులను అందజేశారు. మాకవరపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అలాగే మాకవరపాలెం హైస్కూల్ ఆట స్థలాన్ని పరిశీలించి హెచ్‌ఎంపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. హైస్కూల్ ఆట స్థలాన్ని పరిశీలించగా, నిధులు ఖర్చు చేసినప్పటికీ పనులు అధ్వానంగా ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. ఆట స్థలం వర్షం నీరు నిల్వ ఉండి బురదగా మారడంపై మండిపడ్డారు. ఆట స్థలంలో నీరు నిల్వ ఉండకూడదని, వారం రోజుల్లో పనులు పూర్తిచేసి నివేదిక అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.రమణ, జడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి, డీపీవో సందీప్, తహశీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో ఛాయిసుధ, ఎంఈవోలు జాన్‌ప్రసాద్, మూర్తి, టీడీపీ నాయకులు అల్లు రామునాయుడు, నందకిశోర్ పాల్గొన్నారు.

ఉత్తమ బోధనతో మెరుగైన ఫలితాలు

▸▸ జిల్లా విద్యా శాఖాధికారి అప్పారావునాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో అప్పారావునాయుడు

కె.కోటపాడు, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ బోధనతో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యా శాఖాధికారి జి.అప్పారావునాయుడు సూచించారు. మెరుగైన బోధన ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని చెప్పారు. మండలంలోని చౌడువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన క్లస్టర్ సమావేశంలో డీఈవో మాట్లాడారు. చక్కని ప్రణాళికతో తగిన కృత్యాలు ద్వారా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు ఒకటో తరగతి నుంచి పునాది బాగుండాలని డీఈవో సూచించారు. ప్రతీ పాఠశాలలో వంద శాతం హాజరు నమోదు ఉండాలని, డ్రాపౌట్లను గుర్తించి పాఠశాలల్లో చేర్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు కె.సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్, హెచ్‌ఎం కె.రాజు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత పట్టణంగా నర్సీపట్నం

▸▸ మునిసిపాలిటీలో స్వచ్ఛాంధ్ర దివస్

నర్సీపట్నం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ రహిత పట్టణంగా నర్సీపట్నాన్ని తీర్చిదిద్దుతామని కమిషనర్ జంపా సురేంద్ర చెప్పారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్వచ్ఛాంధ్ర దివస్ చేపట్టారు. ముందుగా కళాశాల విద్యార్థులతో అబీద్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ రహిత వస్తువుల ప్రదర్శనను సందర్శించారు. అక్కడ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, గ్లాసులకు ప్రత్యామ్నాయంగా స్టీల్ బ్యాంక్, వస్త్ర సంచుల స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కమిషనర్ కోరారు.

సంకరజాతి పశువులకు థైలీరియా టీకాలు

దేవరాపల్లి, జూలై 19 (ఆంధ్రజ్యోతి): సంకరజాతి పశువులకు థైలీరియా వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశు సంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. మండలంలోని తెనుగుపూడి గ్రామంలో థైలీరియా టీకాల కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాడి రైతులతో ఆయన మాట్లాడుతూ పశువులకు తీవ్రమైన జ్వరం, నీరసం, పాలు దిగుబడి తగ్గిపోవడం, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తే థైలీరియా వ్యాధిగా గుర్తించాలని చెప్పారు. వెంటనే పశు వైద్యశాలకు తీసుకువెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ దినేశ్, పశు వైద్యాధికారి జి.గాయత్రీదేవీ, సిబ్బంది పాల్గొన్నారు.

కాలువల్లో మట్టి తొలగింపునకు ప్రతిపాదనలు

▸▸ మండల ప్రత్యేకాధికారి శివప్రసాద్

మాడుగుల, జూలై 19 (ఆంధ్రజ్యోతి): కాలువల్లో మట్టిని తొలగించేందుకు అంచనా ప్రతిపాదన తయారు చేయాలని మండల ప్రత్యేకాధికారి ఆర్.శివప్రసాద్ ఆదేశించారు. న్యాయవాది ప్రసాదరావు గ్రీవెన్స్‌లో చేసిన ఫిర్యాదు మేరకు జువ్వాది గెడ్డ సమీపంలోని కాలువను పరిశీలించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడతామని ఎస్‌వో చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ జేఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ఆర్.నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి రామానాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానని జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శనివారం బలిఘట్టంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 18వ వార్డులో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి మహిళలు, విద్యార్థులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. వెంకటలక్ష్మి అనే మహిళతో మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయని అడగగా, గత ప్రభుత్వంలో కనీసం సిమ్మెంటు బస్తా వేసిన పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పీకర్ అయ్యన్నపాత్రుడు రోడ్ల అభివృద్ధి మీద దృష్టిసారించారని చెప్పారు. ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం డబ్బులు పడ్డాయా? అడగగా, జగన్ ప్రభుత్వం ఇంట్లో ఒక పిల్లాడికే ఇచ్చి మోసం చేసిందని చెప్పారు. తర్వాత నిహారికదుర్గ, మరికొందరు విద్యార్థులకు తల్లికి వందనం పథకం గురించి వివరించారు. రావాణాపల్లి పంట కాలువ లైనింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని రైతులు కోరారు.

జగన్ పాలనలో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కి

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాభివృద్ధిని 40 ఏళ్లు వెనక్కి నట్టేశాడని మంత్రి రామానాయుడు విమర్శించారు. 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ అధ్యక్షత జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పోతూపోతూ ఖాళీ చిప్ప కుండ చంద్రబాబు చేతిలో పెట్టిపోయాడని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఏమైనా పొరపాట్లు చేస్తే ఎత్తి చూపాలని, సరిచేసుకోవాలని సూచించాలి తప్పితే, నరికేస్తాను.. చంపేస్తాను.. అనడం ఏమిటని మంత్రి ప్రశ్నించారు. మానవత్వం మచ్చుకైనా లేని వ్యక్తి జగన్ అన్నారు. తలకాయలైనా, మామిడికాయలైనా ఆయన దృష్టిలో ఒక్కటేనన్నారు. పార్టీ కార్యకర్త కారు టైరు కింద పడిపోతే, పక్కకు లాగిపడేసి వెళ్లిపోయారని ఆరోపించారు. అటువంటి వ్యక్తి సమాజానికి అవసరమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, ఎమ్మెల్సీ చిరంజీవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, ఏఎంసీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నర్సీపట్నం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మునిసిపాలిటీ పరిధిలోని రామారావుపేటకు చెందిన రామోజు నాగసూర్యశ్రీ షణ్ముకకు రూ.3.13 లక్షలు, అయ్యన్నపాలేనికి చెందిన కురచ రాజులమ్మకు రూ.39,392, గొలుగొండకు చెందిన వేమగిరి చక్రంకు రూ.75 వేలు, గబ్బాడకు చెందిన పెట్ల మహాలక్ష్మికి రూ.2.15 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేశ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 38 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైనట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైల గోవింద్, మార్కెట్ రాజా పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

నర్సీపట్నం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. శనివారం కళాశాల ఆవరణలో వంద మందికి పైగా నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, నాయుడుపేట, జడ్చర్ల అరబిందో ఫార్మసీ కంపెనీకి చెందిన ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. త్వరలో ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు పాల్గొన్నారు.

పక్కాగా పీ-4 గ్రామసభలు నిర్వహించాలి

రోలుగుంట, జూలై 19 (ఆంధ్రజ్యోతి): పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అమలు చేస్తున్న పీ-4 కార్యక్రమాన్ని గ్రామాల్లో పక్కాగా చేపట్టాలని ఎంపీడీవో నాగేశ్వరరావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 16 సచివాలయాల పరిధిలో గ్రామసభలను నిర్వహించాలన్నారు. ఇప్పటికే 1210 కుటుంబాకు సంబంధించి 2413 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్టు చెప్పారు. వారి జాబితాలను గ్రామసభలో ప్రచురించి అభ్యంతరాలు స్వీకరించాలన్నారు. ఈ సమావేశంలో 24 పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు



కొత్తకోట రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రావికమతం/బుచ్చెయ్యపేట, జూలై 19 (ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో విధ్వంసంగా తయారై ప్రజలకు ఇబ్బందికరంగా మారిన రహదారులను అభివృద్ధి చేయడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చెప్పారు. రావికమతం మండలంలోని కొత్తకోట నుంచి జెడ్.కొత్తపట్నం మీదుగా రేచ్చుపణు రోడ్డు, బుచ్చెయ్యపేట మండలంలోని చింతపాక నుంచి పెదమదిన, గున్నెంపూడి రోడ్డు అభివృద్ధి పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 గ్రామాల ప్రజల రాకపోకలు ఉపయోగపడే ఈ రోడ్డు చాలా కాలంగా కనీస నిర్వహణ లేక ఎక్కడికక్కడ ధ్వంసమై పెద్ద పెద్ద గోతులు ఏర్పడి కనీసం పాదచారులు కూడా నడవలేని స్థితికి చేరిందన్నారు. అటువంటి ఈ రోడ్డును గత వైసీపీ పాలకులు నిర్లక్ష్యంగా వదిలేయడంతో మరింత దారుణంగా తయారైందన్నారు. బుచ్చెయ్యపేట మండలంలోని చింతపాక నుంచి పెదమదిన, గున్నెంపూడి రోడ్డును కూడా అలాగే తయారు చేశారన్నారు. దీంతో పాటు రాజాం నుంచి తురకలపూడి వరకు రూ.1.4 కోట్లతో తారు రోడ్డు నిర్మిస్తామని చెప్పారు. వైసీపీ పాలకులు రోడ్లపై వహించిన నిర్లక్ష్యంతో కూటమి ప్రభుత్వంపై భారం పడిందని ఎమ్మెల్యే చెప్పారు. అయినప్పటికీ ఈ రహదారులను ప్రభుత్వం దశల వారీగా అభివృద్ధి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బుచ్చెయ్యపేట ఎంపీడీవో డి.నాగేశ్వరిదేవి, శ్రీహరి, ఇంజనీరింగ్ అధికారులు ఎన్.మూర్తి, శ్రీనివాస్, ఇంద్రాణి, రెండు మండలాల టీడీపీ నాయకులు కోమటి శంకరరావు, కోట నీలవేణి, జి.సత్యనారాయణ, సత్యనారాయణ, గొకివాడ కోటేశ్వరరావు, దొడ్డి కిశోర్, డి.నరేశ్, డి.గిరిబాబు, డి.సన్యాసిరావు, ఎస్.శ్రీరామమూర్తి, ఎస్.రమేశ్, వి.శ్రీను, నాగేశ్వరరావు, కె.శ్రీను, రుత్తల రాము పాల్గొన్నారు.

జడ్.జోగంపేటను సందర్శించిన అధికారులు

రావికమతం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): జడ్.జోగుంపేట గిరిజన గ్రామాన్ని శనివారం సీఎస్‌డీటీ జి.భాస్కరావు శనివారం సందర్శించారు. రేషన్ పంపిణీకి సబ్ పాయింట్ ఏర్పాటు చేయాలని గిరిజనులు వినూత్నంగా నిరసన తెలపడంపై పత్రికల్లో వచ్చిన కథనాలకు అధికారులు స్పందించారు. ఈ మేరకు గ్రామాన్ని సందర్శించి గిరిజనులతో మాట్లాడారు. గ్రామస్థుల కోరిక మేరకు సబ్ పాయింట్ ఏర్పాటుపై ఉన్నతాధికారులకు నివేదికను పంపుతామని సీఎస్‌డీటీ తెలిపారు.

రైవాడ, పెద్దేరు రిజర్వాయర్ల అభివృద్ధికి రూ.86 కోట్లు

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

చోడవరం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మాడుగుల నియోజకవర్గంలో ప్రధానమైన పెద్దేరు, రైవాడ రిజర్వాయర్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. జల వనరుల శాఖ మంత్రి నిమ్మలతో కలిసి శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో జగన్ ప్రభుత్వం రూ.84 కోట్లు ఇస్తున్నట్టు ప్రకటించినా, నిధులు ఇవ్వకుండా మోసగించిందన్నారు. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం రూ.63 కోట్లు మంజూరు చేస్తూ శుక్రవారం జారీ చేసిన జీవోపై మంత్రి నిమ్మల సంతకం చేశారన్నారు. రైవాడ రిజర్వాయర్ కాలువల అభివృద్ధికి జైకా ప్రాజెక్టు కింద రూ.23 కోట్లు మంజూరు చేశారన్నారు. ఇవికాకుండా డ్రిప్ పథకం కింద రూ.336 కోట్లు విడుదల చేసేందుకు, తద్వారా చోడవరం, మాడుగులతో పాటు అనకాపల్లిలోని ఎలమంచిలి నియోజకవర్గాల రైతులకు మేలు చేకూరేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. మాడుగుల నియోజకవర్గంలో రిజర్వాయర్లకు నిధులు మంజూరు చేసిన మంత్రి నిమ్మలకు ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, టీడీపీ నాయకులు పుప్పాల రమేశ్, రమణబాబు సత్కరించారు.

అచ్చిరాజు ఎన్నో సమస్యలు పరిష్కరించారు

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

నాతవరం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): లాలం అచ్చిరాజు (అబ్బారావు) పార్టీ ఆవిర్భావం నుంచి నియోజకవర్గంలో ఎన్నో సమస్యలను పరిష్కరించి తనకు చేదోడుగా ఉండేవాడని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. వెన్నలపాలెంలో జరిగిన శనివారం ఏఎంసీ మాజీ చైర్మన్ లాలం అచ్చిరాజు సంతాపసభలో ఆయన మాట్లాడుతూ అచ్చిరాజు పార్టీకి వెన్నుముఖగా ఉండేవారని పేర్కొన్నారు. ఎంపీపీ పదవి పార్టీని దక్కేలా అచ్చిరాజు నడిపించేవారని గుర్తు చేశారు. కార్యక్రమంలో తాండవ చైర్మన్ కె.సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్.వెంకటరమణ, నాయకులు పి.కొండబాబు ఎన్.విజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఎస్.సన్యాసిదేముడు పాల్గొన్నారు.

వాలాబులో తాగునీరు సరఫరా

దేవరాపల్లి: మండలంలో వాలాబులో తాగునీటి సరఫరాను పునరుద్ధరించినట్టు ఏఈఈ చంద్రశేఖర్ తెలిపారు. విద్యుత్ మోటార్ కాలిపోవడంతో నీటి సరఫరాకు అంతరాయం కలిగింది. పత్రికల్లో కథనాలు రావడంతో నీటిని పునరుద్ధరించి, కొత్త ప్యానల్ బోర్డు ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

పింఛన్లు, విద్యుత్ సమస్యలపై వాగ్వాదం

అర్హులందరికీ పథకాలు మంజూరు: ఎమ్మెల్యే బండారు



సమావేశంలో మాట్లాడుతుండగా ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్న సభ్యులు

చీడికాడ, జూలై 19 (ఆంధ్రజ్యోతి) ప్రభుత్వం ఏర్పడి 14 నెలలైనా ఒక్క పింఛన్ మంజూరు చేయలేదని, విద్యుత్ సమస్యలు ఎక్కువయ్యాయని సభ్యులు నిలదీశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కురచా జయమ్మ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమస్యలపై వైస్ ఎంపీపీ స్వాతి, సభ్యులు అప్పలనాయుడు, చైతన్య మాట్లాడుతుండగా, టీడీపీ సభ్యులు పోతల చిన్నంనాయుడు, పైలా ముత్యాలనాయుడు ఎదురు ప్రశ్నలు వేశారు. దీంతో ఎమ్మెల్యే సమక్షంలో ఇరు పక్షాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఎమ్మెల్యే కలుగజేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు మంజూరు చేస్తామన్నారు. ఈపీడీసీఎల్ ఏఈఈ వెంకట్రావు మాట్లాడుతుండగా, సమ్యలపై సభ్యులు చుక్క అప్పలనాయుడు, చైతన్య, పెద్దినాయుడు నిలదీశారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఈఈని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎల్బీ పట్నంలో శిథిలమైన వాటర్ ట్యాంకు స్థానంలో కొత్త ట్యాంకు ఇవ్వాలని సర్పంచ్ బి.వెంకటలక్ష్మి కోరారు. చీడికాడ బీసీ కాలనీలో తాగునీటి సమస్య ఉందని, అర్జున గిరిలో ట్యాప్‌లు వేయలేదన్నారు. చుక్కపల్లి, అర్జునగిరి, చీడిపల్లి, తరువూరుకు బస్సు సదుపాయం కల్పించాలని కోరారు. ఈ నెలాఖరుకు వితంతు పింఛన్లు ఇస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రత్యేకాధికారి కేవీఎల్.మూర్తి, ఎంపీడీవో హేమసుందరరావు, తహశీల్దార్ కిశోర్ లింకన్ పాల్గొన్నారు.

ఎడ్‌సెట్ కమిటీ సభ్యుడిగా మూర్తి



ఎంవీవీఎస్ మూర్తి

చోడవరం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎడ్‌సెట్ 2025 కన్వీనర్ కమిటీలో స్థానిక ఉషోదయ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి నియమితులయ్యారు. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ప్రైవేట్ బీఈడీ కాలేజీల్లో బీఈడీ ప్రవేశాలకు నిర్వహించే ఏపీ ఎడ్‌సెట్‌కు ఈ ఏడాది రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ కౌన్సిల్ ఎడ్‌సెట్ కమిటీని నియమించింది. ఈ కమిటీకి కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఎంవీ స్వామి నియమితులయ్యారు. ఈ కమిటీలో సభ్యులుగా మరికొంత మందిని నియమించగా, ఉషోదయ కళాశాలల ప్రిన్సిపాల్ మూర్తికి అవకాశం దక్కింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన మూర్తిని స్టేట్ ఎడ్‌సెట్ కమిటీలో నియమించడంపై కళాశాలల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ హర్షం వ్యక్తం చేశారు.

గోవాడ చీఫ్ ఇంజనీర్‌కు అవార్డు



అవార్డుతో ప్రసాదరావు

చోడవరం, జూలై 19 (ఆంధ్ర జ్యోతి): చక్కెర పరిశ్రమల్లో సాంకేతిక సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు సూచిస్తూ ఇచ్చిన నివేదికపై గోవాడ షుగర్ ఫ్యాక్టరీ చీఫ్ ఇంజినీరు పి.ప్రసాదరావుకు భారతీయ షుగర్ సంస్థ అవార్డును ప్రకటించింది. దేశంలో షుగర్ ఇండస్ట్రీలపై 1975 నుంచి వస్తున్న మార్పులు, ఇతర సాంకేతిక పురోగతి, ఉత్పత్తి ఇతర అంశాలకు సంబంధించి భారతీయ షుగర్ సంస్థ నిపుణులను గుర్తించి అవార్డులు ప్రకటిస్తుంటుంది. తాండవ ఫ్యాక్టరీలో సీఈవోగా పనిచేసిన కాలంలో ప్రసాదరావు షుగర్ మిల్లులలో సాంకేతిక సమస్యలు వాటిని అధిగమించే మార్గాలపై సవివరమైన నివేదికను భారతీయ షుగర్‌కు అందించారు. భారతీయ షుగర్ 49వ వార్షిక సమావేశం ఈనెల 18 గురువారం మహారాష్ట్రలో నిర్వహించారు. ఈ సెమినార్‌లో సీఈ ప్రసాదరావుకు అవార్డును ప్రకటించి అందించారు.

జనసేనకు ఏఎంసీ చైర్మన్ పదవిపై హర్షం

చోడవరం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ఏఎంసీ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషిచేసిన నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ఎస్ రాజును శనివారం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం రామప్పారావు, నాయకులు గూనూరు మూలినాయుడు, కర్రి రమేశ్ తదితరుల స్థానిక కార్యాలయం వద్ద అభినందించారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్ఠానానికి అధినేత పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

భవనం పైనుంచి జారిపడి కార్మికుడి మృతి

బుచ్చెయ్యపేట, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో లైపురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు నక్కా భూలోక భవనం పైనుంచి జారపడి మృతి చెందాడు. మునగపాక మండలం తోటాడలో భవన నిర్మాణ పనులకు భూలోక వెళ్లాడు. అక్కడ పనిచేస్తుండగా శుక్రవారం సాయంత్రం జారి పడిపోయాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం మృతదేహానికి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. భూలోక మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు విలపిస్తున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

అనారోగ్యంతో బుచ్చెయ్యపేట వీఆర్వో..

బుచ్చెయ్యపేట, జూలై 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుచ్చెయ్యపేట గ్రామ రెవెన్యూ అధికారి మొలిపాక ఈశ్వరరావు శనివారం మృతి చెందారు. ఈశ్వరరావు కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. రెండేళ్లుగా ఆయన బుచ్చెయ్యపేట వీఆర్వోగా పనిచేస్తున్నారు. అతని మృతికి తహశీల్దార్ ఎం.లక్ష్మి, రెవెన్యూ సిబ్బంది సంతాపం తెలిపారు. కాగా, మాడుగుల మండలం చింతలూరు అగ్రహారం గ్రామంలో ఈశ్వరరావు స్థిర నివాసం ఉంటున్నారు.

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడి అరెస్టు

నర్సీపట్నం, జూలై 19 (ఆంధ్రజ్యోతి): ఆరు ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసిన నిందితుడ్ని పట్టణ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. అతని దగ్గర నుంచి ఆరు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. శనివారం సీఐ గోవిందరావు విలేకరుల సమావేశంలో అందించిన వివరాలిలా ఉన్నాయి. బలిఘట్టంలో మే 8వ తేదీన జరిగిన మరిడితల్లి జాతరలో సుర్ల లోవరాజు తన బైక్ పోయిందని పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం మునిసిపాలిటీ పరిధిలో కృష్ణాపురం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు, కాకినాడ జిల్లా తుని మండలం సీతంపేటకు చెందిన షేక్ బషీరు బాషా చోరీ చేసిన బైక్‌తో దొరికాడు. అతన్ని విచారించగా సామర్లకోట, పిఠాపురం, తుని రూరల్, యలమంచలి, అనకాపల్లి టౌన్‌లో చోరీ చేసిన ఐదు బైక్‌లు కసిమిరోడ్డులో హాస్టల్ వెనక దాచి ఉంచినట్టు చెప్పాడు. ఆరు బైక్‌లు స్వాధీనం చేసుకొని, అతన్ని రిమాండ్‌కి తరలించామని సీఐ తెలిపారు.